


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 29-08-2019 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 304 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సింధు పసిడి సాధన వెనక ఎంతటి కష్టం!

- ఆనంద్ మహీంద్రా

వార్త 8లో..

## మళ్లీ మిగ్ నడపనున్న అభినందన్

వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ మళ్లీ మిగ్-21 యుద్ధ విమానాన్ని

వార్త 8లో..

## దేశంలో కొత్తగా 75 వైద్య కళాశాలలు !

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు




దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భేటీ అయిన కేంద్ర కేబినెట్ బుధవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రులు ప్రకాశ్ జావడేకర్, పీయూష్ గోయల్ మీడియాకు వెల్లడించారు. దేశంలో కొత్తగా 75 వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్రమంత్రి ప్రకాశ్ జావడేకర్ వెల్లడించారు. వీటి నిర్మాణాన్ని 2021-2022 సంవత్సరానికల్లా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 15,700 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా పెరగనున్నాయని తెలిపారు. చెరకు రైతులను ఆదుకొనేందుకు కేంద్రం అనేక చర్యలు తీసుకుంటోందని..


తరువాయి 2లో..

## పీవీ సింధును సన్మానించిన గవర్నర్ నరసింహన్



హైదరాబాద్: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ లో స్వర్ణం గెలుచుకున్న పీవీ సింధుకు రాజ్ భవన్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజ్ భవన్

తరువాయి 2లో..




# లంచాల వ్యవస్థ ఉండకూడదు

### ఆదాయార్జన శాఖలతో సీఎం సమీక్ష

### గత నాలుగు నెలలుగా ఆదాయంలో వృద్ధిలేదన్న అధికారులు

అమరావతి: రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో లంచాల వ్యవస్థ ఉండకూడదని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీనిపై అధ్యయనం చేసి ఒక మార్గదర్శక ప్రణాళిక రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షకు స్టాంపులు, రిజిస్ట్రేషన్, రవాణా, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ప్రస్తుత పరిస్థితులను విభాగాల వారీగా అధికారులు సీఎంకు నివేదించారు. వాణిజ్యపన్నుల్లో 14శాతం వృద్ధి ఉండాల్సి ఉండగా 5.3శాతానికి తగ్గిందని నివేదికలో పేర్కొన్నారు. గడిచిన నాలుగు నెలల్లో ఆదాయంలో అనుకున్నంత మేర వృద్ధిలేదని అధికారులు స్పష్టం చేశారు. స్టీల్, ఐరన్ రేట్లు కూడా తగ్గడం ఆదాయంపై ప్రభావం చూపుతోందన్నారు. సిమెంటు రేటు కూడా తగ్గడంతో దానిపై వచ్చే పన్నులు తగ్గుతున్నాయని చెప్పారు. వాహన రంగంలో మందగమనంతో జీఎస్టీ తగ్గిందని సీఎంకు అధికారులు వివరించారు. ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఆదాయాలు మెరుగుపడతాయన్న ఆశాభావంతో ఉన్నట్లు తెలిపారు.

**పైలట్ ప్రాజెక్టు కింద 503 దుకాణాలు**

మద్యం వినియోగం గణనీయంగా తగ్గిందని అధికారులు సీఎంకు

తరువాయి 2లో..



## చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా : బొత్స



అమరావతి : రాజధాని అమరావతి ముంపు ప్రాంతంలో ఉందని.. ఇటీవల వచ్చిన వరదలకు రాజధాని ప్రాంతం ముంపునకు గురైందని మంత్రి బొత్స సత్యనారాయణ పునరుద్ఘాటించారు. కర్నూలు కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాజధాని విషయంలో గతంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని.. ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల రాజధాని ముంపునకు గురవుతుందని చెప్పడంలో

తరువాయి 2లో..

# భారత్ మరో చారిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసుకోబోతుంది

● ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోంది ● విశాఖలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### ఘనంగా ఎన్ఎస్‌టీఎల్ అర్ధ శతాబ్ది వేడుకలు




విశాఖపట్నం : చంద్రయాన్-2 ద్వారా భారత్ మరో చరిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసుకోబోతోందని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. గోల్డెన్ జర్నీ పేరిట రూపొందించిన ఫొటో ఆల్బమ్‌ను ఆయన విశాఖలో విడుదల చేశారు. ఎన్ఎస్‌టీఎల్ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఎనిమిది మంది శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలందరికీ నా అభినందనలు. న్యూక్లియర్ సబ్ మెరైన్ వృద్ధి చేసుకున్న కొద్ది దేశాల్లో మనం ఉండటం అద్వితీయం. ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపే చూస్తోంది. మనం ఎవరి వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోం. మన వ్యవహారాల్లోకి వస్తే ఎప్పుడూ చూడని సమాధానం ఇచ్చాం. పొరుగు దేశం ప్రోద్బలం వల్ల వచ్చే ఇబ్బందులను సమర్థంగా తిప్పికొట్టగలం. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమనడానికే ఆర్టికల్ 370 రద్దు జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అంతర్జాతీయ వేదికలపై ఇదే అంశాన్ని స్పష్టంచేస్తున్నారు. దేశమంతా ఒకే స్వరంతో చాటిచెప్పాలి అని అన్నారు.

భారత రక్షణ రంగంలో అత్యాధునిక సమకూరడానికి ఎన్ఎస్ టిఎల్ పరిశోధనలే ముఖ్యకారణం అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. దేశంలోనే అత్యంత ముఖ్యమైన తూర్పునావికాదళానికి ఎన్ఎస్ఎల్ వెన్నుముకగా ఉంది. విశాఖలో ఒకేసారి ప్రారంభమైన తూర్పు నావికా దళం, ఎన్ ఎస్టిఎల్లు దేశ రక్షణ రంగంలోనే ఇపుడు అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నాయని కూడా ఆయన అన్నారు. దేశ రక్షణ రంగంలో ఎన్ఎస్టిఎల్ అత్యంత కీలకమని చెప్పారు. చంద్రయాన్ ప్రయోగంలో కూడా ఎన్ ఎస్ టిఎల్ పాత్ర ఉండటం అభినందనీయం అన్నారు. చంద్రయాన్ సెప్టెంబర్ ఏడున చంద్రుడిపై అడుగుపెట్టబోతుండటం మనకి ఎంతో గర్వకారణమని కూడా ఆయన

తరువాయి 2లో..



# వేదపాఠశాల నిర్మాణ పనులను సందర్శించిన ఈవో త్రినాధరావు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో నిర్మించబడుతున్న వేదపాఠశాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిపి నిర్మాణ పనులను పరిశీలించారు.

## సత్యసాయి విద్యావిహార్ నందు ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




అన్నవరం : తూ.గో.జిల్లా స్థానిక శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు బుధవారం తెలుగు భాషా దినోత్సవం ఎంతో మధుర, మాధుర్య, పదజాల, సహిత,వర్ణిత తెలుగు భాష గొప్పతనము మన్ను నుండి మిన్నంటింది. పద్య, గద్య మిశ్రీత భాషల సంభాషణలతో తెలుగుకి మరింత శోభను జోడించి మధురిమలకు మరింత మాధుర్యమును సమకూర్చి తెలుగు భాషను గూర్చి కవితా, పద సంకలనాలతో గీతాలాపన చేసి తల్లి మీద అనగా తెలుగు భాష మీద ఉన్న ప్రేమను చాటిచెప్పారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కందర్ప.భాస్కర శ్రీరామ చంద్రమూర్తి, మాణిక్యాంబ, వెంకట జోగయ్య శాస్త్రి,గంగరాజు,రామలక్ష్మి,సీత మరియు శ్రీ సత్య సాయి విద్యావిహార్ యాజమాన్యం మరియు కరస్పాండెంట్ హరిప్రసాద్ తమ,తమ అమూల్యమైన సందేశాలను ఇస్తూ తెలుగు భాష గొప్పతనమును వివరించారు.ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## అన్నవరం దేవస్థానం ఈవో త్రినాధరావును కలిసిన ప్రముఖులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా వేంద్ర.త్రినాధరావు బాధ్యతలు స్వీకరించినందున ఆంధ్ర బ్యాంక్ బ్రాంచి మేనేజర్ శివరామకృష్ణ,బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి.భాస్కర్ గణేష్ బాబు మరియు దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యుడు యనమల. రాజేష్ మర్యాద పూర్వకముగా కలసి ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.



## రాష్ట్ర ప్రజల సంక్షేమమే మా బాధ్యత

- పాయకరావుపేట ఎమ్మెల్యే బాబురావు

- పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

కోటవురట్ల : రాష్ట్ర ప్రజల సంక్షేమమే మా బాధ్యత అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. బుధవారం బుధవారం విజయోత్సవంలో భాగంగా రామన్నపాలెం, పికెపల్లి, ఆక్సాహెబ్‌పేట, చినబడ్డేపల్లి, కొడవటిపూడి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. అనంతరం గ్రామంలోని ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల అమలుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందరి సంక్షేమమే మా ధ్యేయమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్.సీతారామరాజు, వైసిపి మండలాధ్యక్షులు రమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరవాడలో వైసీపీపార్టీ కార్యలయం ప్రారంభం

### ముఖ్య అతిథిలుగా ఎంపీ, ఎమ్మెల్యే హాజరు



పరవాడ : మండలకేంద్రమైన పరవాడ బొంకులదిబ్బ వీదిలో నిర్మించిన వైసిపి పార్టికార్యలయాన్ని బుదవారము ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి ఎంపి బి.సత్యవతిమ్మ,ఎమ్మెల్యే అదీప్ రాజ్ హజరై వీళ్ళు చేతులుమీదగా ప్రారంభించారు. అనంతరము అతిథిలు మాట్లడుతూ పార్టికోసము కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కకార్యకర్తకు పార్టిమంచీ గుర్తింపునిస్తుంద నీఅన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,వైసిపి జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, కొయ్యప్రసాద్ రెడ్డి,బండారు రామారావు, విద్యార్ధివిభాగంకార్యదర్శి గెడ్డంఉమ,పైలహరేష్, పైలటివిఅప్పారావు, అంజిరెడ్డి, వెన్నెలసన్యాశిరావు మండలములో గలనాయకులు, కార్యకర్తలు అదికసంఖ్యలో పోల్గోన్నారు.



## దివ్యాంగులకు బహుళ ప్రయోజన శిబిరం

### ఎంపిడిఓ అరుణశ్రీ

మాకవరపాలెం : భారత ప్రభుత్వం కృత్రిమ అవయముల తయారీ సంస్థ, విశాఖపట్నం జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖజిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కొరకు బహుళ ప్రయోజన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 12వ తేదీన నర్సీపట్నం నియోజకవర్గంకు సంబంధించి నర్సీపట్నం శారదాస్కూల్‌లో ఈ శిబిరం జరుగుతుందన్నారు. సహాయ ఉపకరణాలు అనగా మోటారుతో లేదా బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, చంక కర్రలు, కృత్రిమ అవయవాలు, కాలిపర్స్, శ్రవణ యంత్రములు, స్మార్ట్‌ఫోన్లు, డైసీ ప్లేయర్లు, లాప్‌టాప్‌లు, ఎంఆర్ కిట్స్ ఇచ్చుటకు అవసరమైన దివ్యాంగులను గుర్తించడం జరుగుతుందన్నారు. నైపుణ్య శిక్షణ కొరకు దివా&ంయగుల గుర్తింపు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. మానసిక వికలాంగులకు ఉపకరించే లీగల్ గార్డియన్‌షిప్, నిరామయ ఆరోగ్య బీమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై ప్రత్యేకమైన అవగాహన కల్పిస్తారని అన్నారు. వసతి గృహాలు, ప్రత్యేక పాఠశాలలో ప్రవేశాల కొరకు దివ్యాంగులను ఈ శిబిరంలో గుర్తిస్తారన్నారు. ఆర్టీసి బస్సు పాసులు జారీ కొరకు ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దీనికి 40 శాతం ఆపైన వికలాంగత్వం కలిగిన వారు అర్హులన్నారు. బ్యాటరీ ఆపరేటడ్ ట్రైసైకిల్ మంజూరుకు 80 శాతం వైకల్యం తప్పనిసరి అన్నారు. చేతులు దృడంగా ఉండాలని, నెలకు రూ.15వేలు, సంవత్సరానికి రూ.1.80లక్షలు లోపు కుటుంబ ఆదాయం కలిగిన వారు అర్హులని తెలిపారు. శిబిరానికి వచ్చే ముందు ఆదాయ దృవపత్రం, రేషన్ కార్డు, సదరం దృవపత్రం, ఆధార్ కార్డు, నాలుగు ఫొటోలు తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## నర్సీపట్నంలో సంఘం శరణం గచ్ఛామి నాటకం

### అంబేద్కర్ జీవిత చరిత్రను చూసేందుకు తరలివచ్చిన ప్రజానీకం



నర్సీపట్నం : బుధవారం సాయంత్రం నర్సీపట్నం సిటీ క్లబ్‌లో దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్ ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్ఛామి నాటకం ప్రదర్శించారు. అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను కళ్లకు కట్టినట్లు ఈ నాటకంలో చూపించారు. లండన్‌లో ఆయన భారతదేశంలో కుల వ్యవస్థ చేస్తున్న సందర్భంలో అణచివేతను నాటికంలో ప్రదర్శించారు. 1932లో ప్రకటించిన రాంసే మెక్‌డోనాల్డ్ కమ్యూనల్ అవార్డు ప్రకటన, పరవాడ్ జైల్లో గాంధీ కమ్యూనల్ అవార్డుకు వ్యతిరేక నిరాహారదీక్ష చేయడం, అత్యంత విషమ పరిస్థితుల్లో అంబేద్కర్ ఒత్తిడికి గురైన దృశ్యాలు ప్రదర్శించారు. రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నిక, న్యాయశాఖా మంత్రిగా నియామకం, రాజ్యాంగ రచనకు అధ్యక్షని బాధ్యతల స్వీకారం, ఐదు నెలల్లో రాజ్యాంగ రచనను పూర్తి చేయడం, ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యా, ఉపాధిలో నిమ్నజాతులను భాగం చేస్తూ ప్రాతినిధ్యం సాధించిన ఘట్టాలు ఎన్నో నాటికలో స్పష్టంగా చూపించారు. హిందూకోడ్ బిల్ సన్నివేశంలో స్త్రీకి ఆస్తిలో మగవారితో సమానంగా హక్కు వచ్చిన వానితో కులం పట్టింపు లేకుండా వివాహం చేసుకునే హక్కు, వివాహ చట్టం, విడాకుల చట్టం, బహు భార్యాత్వం రద్దు, దత్తతకు సంబంధించి వంటి అంశాలను నాటికలో వివరించారు. నాటకం మొదలైన విగ్రహావిష్కరణ సన్నివేశం దగ్గరకు తిరిగి అంబేద్కర్ వచ్చి తన బౌద్ధ మతస్వీకారాన్ని వివరిస్తూ చాలా ఉద్వేగంగా చూపారు. అనంతరం స్టేజి మీద ఉన్న పెద్దలందరూ కలిసి అంబేద్కర్ ఆశయాన్ని ముందుకు తీసుకువెళతామని చేసే ప్రతిజ్ఞతో ఈ కళారూపం ముగిసింది. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ అధ్యక్షులు జెవి.ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దీనిలో భాగంగానే నర్సీపట్నంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. వాట్సాప్, ఇంటర్నెట్ కాలంలో సైతం ఈ నాటిక కళారూపాన్ని చూసేందుకు భారీ ఎత్తున ప్రజలు, విద్యార్థులు, ప్రముఖులు హాజరు కావడం విశేషం. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, గురుబాబు, డిసిహెచ్.రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నా : బొత్స

తప్పేముందని ఆయన ప్రశ్నించారు.

రాజధానిపై జరుగుతున్న చర్చల్లో తనకెలాంటి సంబంధం లేదన్నారు. కేంద్ర జలశక్తి అభియాన్ పథకంలో భాగంగా ఏపీలో తాగునీటి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని బొత్స తెలిపారు. మొదటి దశలో కర్నూలు జిల్లా ఉందని ఆయన చెప్పారు. త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు బొత్స వివరించారు.

## దేశంలో కొత్తగా 75 వైద్య కళాశాలలు!

చెరకు రైతులకు రూ.6వేల కోట్ల ఎగుమతి రాయితీలు ఇస్తామని ప్రకటించారు. ఆ రాయితీలను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమచేయనున్నట్టు వెల్లడించారు. పంచదార ఎగుమతి విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. మిగులు పంచదారను 2019-20 సీజన్‌లోగా ఎగుమతి చేస్తామని తెలిపారు. ఈ సంవత్సరంలో 60లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేస్తామని జావడేకర్ వివరించారు.

బొగ్గు గనుల్లో 100శాతం ఎఫ్‌డీఐలకు అనుమతి: పీయూష్ గోయల్

గతంలో విదేశీ మారక నిల్వలు సున్నా స్థాయికి పడిపోయాయని.. ప్రధాని మోదీ హయాంలో విదేశీ మారక నిల్వలు 280 మిలియన్ డాలర్లకు చేరాయని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని.. తయారీ రంగం హబ్‌గా భారత్‌ను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఎఫ్‌డీఐ నిబంధనలు సరళీకరించి పెట్టుబడులను పెంచామన్నారు. మేకిన్ ఇండియాలో భాగంగా ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని ప్రకటించారు. ప్రింట్ మీడియాలోని 26శాతం ఎఫ్‌డీఐల అనుమతి డిజిటల్ మీడియాకూ వర్తింపజేస్తున్నట్టు వెల్లడించారు. బొగ్గు గనుల్లో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## పీవీ సింధును సన్మానించిన గవర్నర్ నరసింహన్

దర్బార్ హాల్ లో పీవీ సింధును గవర్నర్ నరసింహన్ సన్మానించారు. అనంతరం పారా షట్లర్ మానసి జోషిని గవర్నర్ నరసింహన్ దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, కోచ్ పుల్లెల గోపీచంద్, పీవీ సింధు కుటుంబసభ్యులు, పలువురు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు.

## లంచాల వ్యవస్థ ఉండకూడదు

వివరించారు. 2018%--%2019లో 125 లక్షల కేసుల మద్యం విక్రయం జరిగిందన్నారు. బెల్టుషాపుల ఏరివేత వల్ల 2019 జులై నాటికి 12 లక్షల కేసుల వినియోగం తగ్గిందని తెలిపారు. మద్య నియంత్రణ, నిషేధానికి, డీఎడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి పైలట్ ప్రాజెక్టు కింద 503 దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. మద్యం దుకాణాల ఏర్పాటు ద్వారా 16వేల ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. మద్య నియంత్రణ, నిషేధం అమలుకు ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసు విభాగాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. స్మగ్లింగ్ జరగకుండా, నాటు సారా తయారీ కాకుండా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. మద్యం వల్ల వచ్చే అనర్థాలపై పాఠ్యప్రణాళికలో ఉంచాలని సీఎం ఆదేశించారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు మద్య నియంత్రణ, నిషేధంపై శిక్షణ ఇవ్వాలన్నారు. మద్య నిషేధం అమలుకోసం గ్రామ సచివాలయంలో మహిళా పోలీసులను వినియోగించాలని సూచించారు.

## భారత్ మరో చతరిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేసుకోబోతుంది





అన్నారు. ఇక, భారత్ పై ఇతర దేశాలు దాడి చేశాయి కానీ మనం ఏ దేశంపైనా దాడులకి పాల్పడలేదని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు. మనపై ఎవరు దాడులు చేసినా తగిన గుణపాఠం చెప్పామని పేర్కొన్నారు. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అని ఇక దీనిపై మాట్లాడాల్సిన అవసరం లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ఆశయాలకనుగుణంగా రక్షణ రంగంలో 75 శాతం స్వదేశీ పరిజ్ఞానం లక్ష్యంగా డిఆర్డిఓ పనిచేస్తుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భముగా ఎన్ఎస్టిఎల్ రూపొందించిన సహాయక్ సిస్టమ్ ను తూర్పు నావికా దళానికి అందించిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అర్ధ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న ఎన్ఎస్టిఎల్క్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వివిధరంగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు ప్రధానం చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్,పశ్చిమ నియోజకవర్గం ఎంఎల్ఏ పి గణబాబు, తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్, డిఆర్ డిఓ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి, ఎన్ఎస్టిఎల్ డైరక్టర్ డాక్టర్ నందగోపన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా పైలశ్రీనువాస్ జన్మదిన వేడుకులు



పరవాడ: పరవాడ మాజీ ఎమ్మేల్యే పైలఅప్పలనాయుడు (నాయుడుబాబు) తనయుడు వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు జన్మదిన వేడుకులు బుదవారము పరవాడలో అంగరంఫు వైభవంగా జరిగాయి. అనకాపల్లి ఎంపి బి.సత్యవతిమ్మ,పెందుర్తి ఎమ్మేల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ సమక్షంలో కేక్ కట్ చేసారు.అనంతరము జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే మండలములో గల నాయకులు ,అదికారులు,కార్యకర్తలు పోల్గోనీ పైలశ్రీనువాసురావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,వైసిపి జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, బండారురామారావు, పైలటివిఅప్పారావు, చుక్క రవికుమార్ ,పైల హరేష్ ,పెదిశెట్టి శేఖర్ ,గొర్లిగోపి, బురదరాజు,వెన్నెలసన్యాశిరావు, బొద్దపు చిన్నారావు, పోతలఅప్పలనాయుడు, చీపురుపల్లి సన్యాశిరావు, బొందుఅచ్చిబాబు,కావలి వాసు, యమ్ .కిరణ్ చందు, ఒమ్మిఅర్జున్ ,పల్లా అప్పారావు, ఇల్లపు ప్రసాద్ ,అంజిరెడ్డి, పైలఅప్పలనాయుడు,వెన్నెల అప్పారావు,గండిగోవింద్ ,పైలనరేష్ ,చుక్కగోపి తథితర్లుపోల్గోన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం



పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వ విద్యాలయంలో సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఏయూ శ్రీ గాయిత్రీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏయూ రంజని గెస్ట్‌హౌస్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. ఇటీవల పదవీ విరమణ చేసిన ఎస్.ఎల్ నరసింహం, ఏ.వి.ఆర్ శాస్త్రి, డి.ఎస్.ఎల్ నరసింహా రావు, డాక్టర్ బి.వి.ఎస్ అవధానిలను సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పని చేయడం తమ పూర్వజన్మ సుకృతమన్నారు. పదవీ విరమణ తరువాత తమకు సత్కరించడం తమకు అమితానందాన్ని ఇచ్చిం దన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ చైర్మన్ హరగోపాల్, గౌరవ అధ్యక్షుడు నందగోపాల్, అధ్యక్షులు సి.హెచ్ సాంబ శివ రావు, ఉపాధ్యక్షులు రమణమ్మ, కార్యదర్శి కె.వి.ఎన్ క్రిష్ణ, కోశా ధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# చవితి ఉత్సవాలకు సిద్ధమౌతున్న బొజ్జ గణనాధుడు



సబ్బవరం : సబ్బవరం మండల కేంద్రంలోని బొజ్జ గణనాధుడు విగ్రహాలను అనకాపల్లి రోడ్డులో శాలిహహన (కుమ్మరి) సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాల వారు సహజ సిద్ధంగా మట్టి గణపతి విగ్రహాలను రెండు నెలలు ముందు నుండి తయారు చేస్తున్నప్పటికి కృత్రిమ పద్దతుల్లో రాజస్థాన్ కళాకారులు తయారు చేస్తున్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరిపీచు, ఇతర రసాయనాలు కలిపి భారీ గణపతి విగ్రహాలు తయారుచేసి అమ్మకాలు జరగుతున్నాయి. ముందస్తుగా ఆర్డర్లు తీసుకుని కొంత మంది తయారు చేస్తుండగా తయారు చేసినవి అమ్మకానికి సిద్దంగా కొంత మంది ఉంచారు. విగ్రహాలకు రక రకాలు రంగులు వేసి అందంగా తయారు చేస్తు న్నారు. ఒక్కొక్కటి మూడు నుండి ఆరు అడుగులు ఎత్తులో చేస్తున్నారు. ఒక్కొక్కటి వెయ్యి నుండి 20 వేల రూపాయలు వరకు ధర పలుకుతుంది. గతంలో ఇటువంటి విగ్రహాల కోసం దూర ప్రాంతాలకు వాహనాలను తీసుకెళ్లి తెచ్చుకునేవారు. ఇప్పుడు సబ్బవరంలో విగ్రహాలు తయారీ కేంద్రంగా నిలిచింది అన్నారు.

స్థానికంగా అందుబాటు ధరల్లో ఈ విగ్రహాలు లభించడం వల్ల చాలా మంది వీటిని కొనుగోలు చేయడానికి ఉత్సాహాన్ని చూపిస్తున్నారు.

ఈ విగ్రహాలను రాజస్తాన్ నుండి ఒక కుటుంబం ఐదేళ్ల నుండి సబ్బవరంలో జీవిస్తూ ఉండి సీజన్‌లో అక్కడ నుండి 10 మంది అదే రాష్ట్రానికి చెందిన కళాకారుల సహకారంతో అందమైన గణపతి విగ్రహాలను దసరా సీజన్‌లో దుర్గాదేవి విగ్రహాల తయారీ చేసి విక్రయిస్తున్నారు.

# గ్రామీణ విద్యార్థుల్లో భావనైపుణ్యాలు పెంపొందించాలి

## వర్శిటీ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకటరావు



ఆచార్య వెంకటరావును సత్కరిస్తున్న కె.సంతోష్

ఆంధ్రాయూనివరి&:టీ : గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో భావ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఏయూ అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు అన్నారు. బుధవారం ఉదయం ద్వారకానగర్‌లో ఏర్పాటు చేసిన ఆంగ్ల భాష నైపుణ్య శిక్షణ కేంద్రం 'టాఓ ఎడ్యుకేర్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతకు సాఫ్ట్‌స్కిల్స్, భావ నైపుణ్యాలపై తర్ఫీదును అందించడం ద్వారా వారిలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం సాధ్యపడు తుందన్నారు. విద్య పరమార్ధం సేవ అని, పేద వారికి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉచిత సేవలను అందించాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడానికి భాషా నైపుణ్యాలు దోహదకారిగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో టాఓ ఎడ్యుకేర్ సిఈఓ కె.సంతోష్ కుమార్, గోపి క్రిష్ణ, డాక్టర్ కె.శాంతి, బి.వి.కె చైతన్య, నిఖిత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఆచార్య కె.వెంకట రావును సత్కరింజి జ్ఞాపికను బహూకరించారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన దుండగలను వెంటనే శిక్షించాలి



గాజువాక: తమిళనాడు వైదార్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చిన దుండగలను తక్షణమే శిక్షించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైకాపా ఎస్సీఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి మార్డపూడిపరదేశి డిమాండ్ చేసారు. బుధవారం గాజువాక 100అడుగుల రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని కూల్చినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ ధర్నా, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చడం దారుణమని అన్నారు. అనగారిన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను ప్రతీ ఒక్కరూ గుర్తించుకోవాలని, భారత రాజ్యాం గాన్ని రచించి పొందుపర్చిన అపరమేధావి, భారతమాత ముద్దుబిడ్డ, దళితుల ఆశాజ్యోతి డా.బి.ఆర్.అంబేద్కర్ అని అటువంటి మహానుభావుడిపై ఇటువంటి చర్యలకు పాల్పడిన సంఘవ్యతిరేకశక్తులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు రాజాన రామారావు, కటికలకల్పన, ఆనంద్‌బాబు, దేవులపల్లి సంపూర్ణం సంపంగి ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార తత్వమే గణపతి : స్వామీ సచ్చిదానంద



అనకాపల్లి : ఓంకారతత్వమే గణపతి అని, స్వామి సచ్చిదానంద అన్నారు. మండలంలో సిరసపల్లి గ్రామంలో ఉన్న శ్రీ చింతామణి గణపతి దత్తక్షేత్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న గణపతి మహాయాగానికి ఆయన విచ్చేసారు. ఈసందర్బంగా స్థానిక విలేకర్లతో బుధవారం మాట్లాడారు. ఓంకార తత్వమే గణపతి అనేది తెలియజేసేందుకే ఐదు రోజులపాటు ఇక్కడ గణేష పురాణ ప్రవచనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి, ప్రవచనాల ద్వారా తెలుసుకుంటున్నారని చెప్పారు. యువత మహిళలు పెద్ద సంఖ్యలో ఆద్యాత్మిక బాట పట్టడం సంతోషంగా ఉందన్నారు. విదేశాలలో కూడా, అద్యాత్మిక భావనలు పెరుగుతున్నాయన్నారు. మైసూరు కేంద్రంగా దత్తత క్షేత్రాలు సుమారు 70 వరకు దేశంలో పనిచేస్తున్నాయన్నారు. భాగవతం, రామాయణం వంటివి భక్తులు విస్తృతప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. అద్యాత్మిక ప్రచారమే కాకుండా, సేవా కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టినట్లు చెప్పారు. అనాద శవాలకు అంత్యక్రియలు వివిధ చోట్ల మెడికల్ క్యాంపులు తుఫాన్ వంటి ప్రభావాలు ఏర్పడినపుడు సహాయ సత్కారాలు, వైద్య సేవలు, వంటివి వాలంటీర్లు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ గణపతి సేవలో తరించాలన్నారు. మరిన్ని ఆశ్రమాలు నెలకొల్పడం జరుగుతుందన్నారు. అలాగే భక్తుల కోసం 45 ఏళ్లుగా భక్తి మాల పత్రిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చింతామణి గణపతి క్షేత్రాన్ని ప్రతీ ఒక్కరూ సందర్శించాలని విజ్ఞప్తి చేసారు. రాబోయే రెండురోజులు ప్రవచనాలలోపాల్గొనాలన్నారు. విదేశాలలో కూడా, సేవలు విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీ, రుషీకేస్, ముంబాయి వంటి ప్రాంతాలలో ఆశ్రమ సేవలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పది మందికి సేవ చేయడమే గణపతి దత్త క్షేత్రం లక్ష్యమని, సచ్చిదానంద స్వామి తెలిపారు.

# వీసీ ప్రసాదరెడ్డిని అభినందించిన డీపీఎస్ ఉపాధ్యక్షులు


ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయిన డాక్టర్ యు.వి రమణ

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని హైదరాబాద్‌లోని దిల్లీ పబ్లిక్ స్కూల్స్ ఉపాధ్యక్షులు డాక్టర్ యు.వి రమణ భేటీ అయ్యారు. వర్శిటీ వీసీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆచార్య ప్రసాద రెడ్డిని అభినందించారు. అనంతరం ఇరువురు విద్యారంగ అంశాలపై చర్చించారు.

# ఏపీ పోలీస్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం



మధురవాడ : మహా విశాఖ పరిధి బక్కన్నపాలెం 16 వ ఏపీ ఎస్పి బెటాలియన్ ప్రాంగణంలో బుధవారం ఏపీ పోలీస్ అసోసియేషన్ కార్యాలయంను కమాండెంట్ వి. జగదీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన ఈ కార్యాలయం ప్రారంభించుకోవడం చాల సంతోషంగా ఉందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేసారు అలాగే పోలీసులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జి. వి. ప్రభాకర్ రావు, పి. లోకనద బాబు, ఎ. పురుషోత్తమ రావు అసోసియేషన్ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కార్యదర్శి దుర్యోధనరావు యూనిట్ డాక్టర్స్ ఎ.తేజోవతి, ఆర్.ప్రేమిలా, ఆర్ఐలు కె.తులసి రావు, కె.శ్రీనివాసరావులు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# స్వర్ణకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



గాజువాక: స్వర్ణకారులను అన్నివిధాలుగా ఆదుకుంటామని, వారిసంక్షేమం, అభివృద్ధికోసం వైకాపాపా ప్రభుత్వం పాటుపడుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి స్పష్టం చేసారు. కంచి కామాక్షి స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వర్ణకార, వడ్రంగి పనిచేసి జీవనోపాది పొందుతూ అనేక ఇబ్బందులకు గురౌతున్న స్వర్ణకారులకు ఇల్లులేని ప్రతీ ఒక్కరికీ స్వంత ఇల్లు కళ నేరవేరుస్తామని అన్నారు. అలాగే జీవన బృతిక్రింద 10వేల అందేటట్లు కృషి చేస్తామని అన్నారు. బి.సిరోడ్డు జంక్షన్‌లో డివైడర్‌ను తొలగించి సిగ్నల్ పాయింట్ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలన్నీ అందేటట్లు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తుంపాలతాతారావు, దొడ్డిరమణ, సౌకత్‌ఆలీ, కేశవరపు సతీష్, మంత్రిమంజుల, బొత్స వాసు, సత్యన్నారాయణ, నానాజీ, ప్రసాద్, స్వర్ణకారసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరినాట్లు దాటిపోయాక రైతులకి సూక్ష్మపోషకాలందిస్తారా

అనకాపల్లి : ఆగస్టు నెలాఖరు కావస్తున్నా ఇంకా విశాఖజిల్లాలో రైతులకు సూక్ష్మ పోషకాలను వ్యవసాయశాఖ అధికారులు సరఫరా చేయకపోవడంపై జై అనకాపల్లిసేన అధ్యక్షులు కొణతాలసీతారాం ఆగ్రహం వ్యక్తం చేశారు. భూసార పరీక్షలు చేసి లోపాలున్న సూక్ష్మ పోషకాలను చల్లిన తరువాత దుక్కు మొదులు పెట్టాలని, అలాంటి నాట్లు దశకి వచ్చినా నేటికీ ఇంకా సూక్ష్మపోషకాలను అధికారులు సరఫరా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్టు చేసుకుంటున్న ప్రచారం ఆచరణలో మాత్రం లేదని విమర్శించారు . ఆగస్టు మొదటివారంలో ఇవ్వాల్సిన సూక్ష్మపోషకాలను నేటివరకూ ఇంకా సరఫరా చేయకపోవడం వలన రైతులు ప్రైవేటుగా వీటిని కొనుగోలు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. చాలా చోట్ల భూసార పరీక్షలు చేసిన ఫలితాలు కూడా రైతులకు చెప్పలేదన్నారు. భూమిలో సారం లేకపోతే రైతులు ఎంత పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసినా ఏం ఉపయోగం వుంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వం భూసార పరీక్షలు చేసిన వెంటనే ముందు వాటి ఫలితాలు రైతులకు వివరించి, దుక్కిలు దున్నడానికి కంటే ముందు సూక్ష్మ పోషకాలను రైతులకు అందజేయాల్సి వుందన్నారు. కానీ ఈ విషయంలో వ్యవయసాయశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆగస్టు నెలఖరు అవుతున్నా నేటికీ జిప్సం, బోరాన్, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు రైతులు చేరలేదున్నారు. రైతులు జరగాల్సిన మేలు జరగడం లేదని ఆయన ఆరోపించారు.

రక్షణ మంత్రిత్వశాఖ
నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366, ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
QUOTING No.: RPYP/CON/18-19/294
1. ND(V) వద్ద TS, QA మరియు HR డివిజన్స్‌లో ఇంటర్నల్ ఏరియా మెయిన్‌టెనెన్స్ కోసం కన్జర్వెన్సీ సర్వీసులు అద్దెకు తీసుకునేందుకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్లీ సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లను వెబ్ "www.defproc.gov.in" నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. బయానా చెల్లింపు నిమిత్తం ఆఫ్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌తో పాటు ఏదేని జాతీయ బ్యాంక్ నుండి రూ.1,55,000/- లకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను కూడా జతచేయాలి.
3. ఆఫ్‌లైన్ సీల్డు టెండర్లను నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నంలోని విజయనగర్ గేటు వద్ద ఉంచిన "MYP" గా మార్క్ చేసిన టెండరు బాక్స్‌లో వేయవలసి ఉంటుంది లేదా ఈ కార్యాలయానికి 07 సెప్టెంబర్ 19 (1830 గంటలు)లోగా చేరే విధంగా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపాలి.
davp 10702/11/0131/1920 DGM (RP)

రక్షణ మంత్రిత్వశాఖ
నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366, ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన
QUOTING No.: RPYP/SER/19-20/006
1. నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం వద్ద ఒక సంవత్సర కాలానికి MQA డిపార్ట్‌మెంట్‌కు చెందిన మెజరింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్ మరియు టెస్ట్ ఎక్విప్‌మెంట్స్ INSITU/ఇన్-హౌస్ క్యాలిబ్రేషన్ కొరకు సర్వీసులు అద్దెకు తీసుకునేందుకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్లీ సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లను వెబ్ "www.defproc.gov.in" నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. బయానా చెల్లింపు నిమిత్తం ఆఫ్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌తో పాటు ఏదేని జాతీయ బ్యాంక్ నుండి రూ.16,000/- లకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్‌ను కూడా జతచేయాలి.
3. ఆఫ్‌లైన్ సీల్డు టెండర్లను నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నంలోని విజయనగర్ గేటు వద్ద ఉంచిన "MYP" గా మార్క్ చేసిన టెండరు బాక్స్‌లో వేయవలసి ఉంటుంది లేదా ఈ కార్యాలయానికి 07 సెప్టెంబర్ 19 (1830 గంటలు)లోగా చేరే విధంగా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపాలి.
davp 10702/11/0130/1920 DGM (RP)

# వీసీ ప్రసాదరెడ్డితో జర్మనీ సాంకేతిక నిపుణుడు


ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న అడపా రామ గోవింద

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో జర్మనీలోని హెచ్‌టిసి గ్లోబల్ , గ్లోబర్ ఇంజనీరింగ్ డిప్యూటి డైరెక్టర్ అడపా రామ గోవింద భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి వీసీ ప్రసాద రెడ్డిని అభినందించారు. అనంతరం వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. కార్యక్రమంలో విశాఖ పోర్టు ట్రస్ట్ పూర్వ పిఆర్ఓ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 2 నుంచి స్వయంభూ విఘ్నేశ్వరుని నవరాత్రి మహొత్సవాలు ప్రారంభం



చోడవరం : జిల్లాలో మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల(సెప్టెంబరు) 2 సోమవారం వినాయక చవితి పర్వదినం నుండి 10వ తేదీ మంగళవారం వరకు గణపతి నవరాత్రి మహొత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తెలిపారు. దేవాదాయశాఖ, శ్రీ బాలగణపతి సేవా సంఘం, భక్తుల ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాల సందర్భంగా కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామిని దర్శించుకునేందుకు స్థానిక భక్తులతో పాటు, జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని, అందుకు భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. గణపతి ఉత్సవాల సందర్భంగా విశేష పూజలు అర్చనలతో పాటు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

# 30న పోలమాంబ పండుగ

మాకవరపాలెం : శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెంలో ఈ నెల 30న పోలమాంబ అమ్మవారి పండుగ నిర్వహిస్తామని ఆలయ అర్చకులు కనకరాజు శర్మ తెలిపారు.

ఈ సందర్భంగా 29న ప్రత్యేక పూజలు, 30న అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి దర్శించుకోవాలని ఆయన కోరారు.

# విజయభాను

## సంపాదకీయం

### అమెజాన్ కార్చిచ్చు

గత మూడు వారాలుగా అమెజాన్ అడవి మంటల్లో చిక్కుకున్నది. భూగోళానికి ఊపిరితిత్తులుగా ఉన్న అమెజాన్ అడవిలో అగ్గి రాజుకోవటం తీవ్ర పరిణామం. జీవవైవిధ్యంతో వృక్ష, జంతు సంపదకు కేంద్రమైన అడవి అగ్నికీలలకు ఆహుతి అవుతున్నది. దీంతో పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందనటంలో సందేహం లేదు. అడవిలో వేలాది కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన మంటలు, ఆ మంటల నుంచి వెలువడుతున్న పొగలు ఆకాశాన్ని కమ్మేస్తున్నాయి. దీనిపట్ల లాటిన్ అమెరికా, యూరప్ దేశాలన్నింటా తీవ్ర భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గతితప్పి న అభివ ృద్ధి విధానాల కారణంగా గ్రీన్‌హౌజ్ ఎఫెక్ట్‌తో అష్టకష్టాలు పడుతున్న దేశాలకు అమెజాన్ కార్చిచ్చు గోరుచుట్టుపై రోకటిపోటులా మారింది. భూతాపాన్ని తగ్గించేందుకు ఇప్పటికే అనేక ప్రణాళికలు రచిస్తూ అభివ ృద్ధి విధానాల్లో మార్పులకు శ్రీకారం చుట్టాలనీ, అడవుల పునరుద్ధరణకు పెద్దపీట వేయాలని ప్రపంచదేశాలన్నీ ఆరాటపడుతున్నాయి. ఈ సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద అడవి అమెజాన్‌లో చెలరేగిన మంటలు మానవాళికి మరో హెచ్చరికగా భావించా లి. బ్రెజిల్, పెరూ, కొలంబియా, ఈక్వెడార్, బొలీవియా, గయానా, సురినామ్, ఫ్రెంచ్‌గయానా లాంటి ఎనిమిది దేశాల్లో 26 లక్షల చదరపు మైళ్లలో అమెజాన్ అడవి విస్తరించి ఉన్నది. ఇప్పుడు ఈ దేశాలన్నీ అమెజాన్ మంటలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.

వాతావరణ సమతుల్యతకు దన్నుగా ఉన్న అమెజాన్ అడవి వర్షాలకూ ఆధారం.

అందుకే అమెజాన్ అడవిని వర్షారణ్యం అని పిలుచుకుంటారు. అమెజాన్ అడవి విస్తీర్ణంలో 60 శాతం దాకా బ్రెజిల్‌లోనే విస్తరించి ఉన్నది. దీంతో అమెజాన్ పరిరక్షణ అంతా బ్రెజిల్‌పైనే ఆధారప డి ఉంటుందనటంలో సందేహం లేదు. అయితే గత జనవరిలో బ్రెజిల్ అధ్యక్షుడిగా అధికారపగ్గాలు చేపట్టిన బొల్సొనారో విధానాలు అమెజాన్ పాలిట శాపంగా మారాయి. ఆయన అధికార పీఠం ఎక్కేముందే బ్రెజిల్ అభివ ృద్ధికి అడ్డంకిగా ఉన్న అటవీ పరిరక్షణ చట్టాలను సమూలంగా మార్చేస్తానని ప్రకటించాడు. అధ్య క్ష పదవిని చేపట్టిన తర్వాత అమెజాన్ అడవిని ఆర్థికవనరుగా చూస్తూ పెద్ద ఎత్తున అటవీ సంప ద నరికివేతకు పాల్పడు తూ గనుల తవ్వకాలను చేపట్టాడు. కలప ఎగు మతులను ప్రోత్సహిస్తూ అడవిని కలప వ్యాపార కేంద్రం చేశాడు. అంతేకాకుండా పెద్దఎత్తున అడవిని నరికివేసి ఆ స్థానంలో సోయాబీన్, ఆయిల్‌పామ్ వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తున్నాడు. జనవరిలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి కీ 1,330 చదరపు మైళ్ల అడవి అంతర్ధానమైపోయింది. అంటే అటవీ నరికివేత ఏ స్థాయిలో జరుగుతున్నదో ఊహించుకోవచ్చు. సరిగ్గా ఇలాంటి పరిస్థితిలోనే జూలై-ఆగస్టు నెల నుంచి ప్రారంభమయ్యే వేసవిలో అమెజాన్ అడవిలో మంటలు చెలరేగాయి. ఇవి గతంతో పోలిస్తే చాలా తీవ్రస్థాయిలో అదుపుచేయలేని స్థితిలో రోజురోజుకూ విస్తరిస్తుండటమే ఆందోళనకరం. అయితే వివిధ దేశాల సూచన మేరకు 40 వేల మంది సైనిక బలగాలతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్న దాఖలాలు కనిపించకపోవటమే విషాదం.

పర్యావరణానికి భంగం కలుగకుండా అన్ని దేశాలు బాధ్యత వహించాలని 1992లో జరిగిన ధరిత్రి సదస్సు ప్రపంచదేశాలకు పిలుపునిచ్చింది. ఆ సదస్సు బ్రెజిల్‌లోని రియో డీ జెనిరోలోనే జరుగటం గమనార్హం. ఇప్పుడు బ్రెజిల్ పాలకుల విధానాలే ధరిత్రి సదస్సు స్ఫూర్తికి తిలోదకాలివ్వటం పట్ల పలు దేశాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఆధునిక ప్రపంచంలో పర్యావరణానికి హానిజరిగితే ఎంతటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో అనుభవంలోకి వస్తున్నది. అయినా చెట్ల నరికివేత నిలిచిపోవటం లేదు. గతేడాది ప్రపంచవ్యాప్తంగా మూడుకోట్ల 90 లక్షల ఎకరాల్లో చెట్లు కనుమరుగయ్యాయి. ఇందులో 89 లక్షల ఎకరాలు వర్షారణ్యాలు కావటం గమనించదగ్గద ని మేరీల్యాండ్ విశ్వవిద్యాలయం తన పరిశోధనలో వెల్లడించింది. 1990 నుంచి 2000 మధ్యకాలంలో ఏటా సుమారు నాలుగుకోట్ల చెట్లు నరికివేయబడినాయి. ఈ నేపథ్యంలోంచే ఐక్యరాజ్యసమితి భూమి మీదున్న ప్రతి ఒక్కరూ ఒక మొక్క అంటే 780 కోట్ల మొక్కలు నాటాలని పిలుపునిచ్చింది. కోస్టారికా లాంటి దేశం అడవి పునరుద్ధరణను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులను ప్రకటించింది. ఇదేదారిలో మెక్సికో, చైనా, బొలీవియా వంటి దేశాలు నడుస్తున్నాయి. చెట్ల పెంపకం, అడవుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నాయి. జీ-7 శిఖరాగ్ర సమావేశం కూడా అమెజాన్ మంటలపై ఆందోళన వ్యక్తంచే సింది. మంటలను ఆర్పేందుకు బ్రెజిల్‌కు ఆర్థికసాయాన్ని కూడా ప్రకటిస్తూ పలు దేశాలు ముందుకువస్తున్నాయి.

## గురుకుల విద్యార్థులను అభినందించిన మంత్రి అవంతి



మధురవాడ : నీతి అయోగ్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన అటల్ ఇన్నోవేషన్ మారథాన్- 2019లో గురుకుల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి దాదాపు రెండువేల ప్రాజెక్టులతో పోటీపడగా కొమ్మాది గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థునులు జి మౌనిక, వర్షిని, రూపొందించిన ఆల్ ఇన్ వన్ రోబో( అగ్రి టెక్ రోబో) కు ప్రథమ స్థానం లభించింది. ఈ ఘనత సాధించిన విద్యార్థునులు, ఉపాధ్యా యులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సాంకేతిక పరంగా అభివృద్ధి చెందాలని విద్యార్థులకు తగు సూచనలు చేశారు. వచ్చేనెల 13 న దేశ రాజధాని లో జరగబో యే తుది కార్యక్రమానికి ఎంపిక కాబడిన విద్యార్థునులను ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తు చెట్టు మహేష్, చందర్రావు, ప్రిన్సిపాల్ ఎస్ రూపవతి, ఏ టి ఎల్ ఇంచార్జ్ టి రాంబాబు, గురుకుల సమన్వయకర్త చంద్రశేఖర రావు, సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్పీసీఎల్ వారిచే రైల్వే కళాసీలకు సత్కారం




విశాఖపట్నం : ఆగష్టు 16 నుండి 31 వరకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే నిర్వహించబడుతున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా ఆరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా విశాఖ రైల్వే కళాసీలకు సత్కార కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. రైల్వే విశ్రాంతి గదుల ఇంచార్జి పల్లి కైలసనాథ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రతలో ఎంతో ప్రగతి సాధించినా ఇంకా ఎంతో కృషి చేయాల్సిన అవసరం మిగిలి వుందని, ఇలాంటి సామాజిక హిత కార్యక్రమాలకు హెచ్పీసీఎల్ ముందుకు రావడం ఎంతో అనంద దాయకమని అన్నారు. నిరంతరం ప్రజలతో మమైకమై వుండే రైల్వే కళాసీలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడమే కాక ప్రయాణికులలో కూడా అవగాహన కలిగించడంలో ముం దుండాలని హెచ్పీసీఎల్ డీజీఎం నరసింహ దాసు అభిలషించారు.

విశాఖ మరియు మొత్తం భారత దేశంలో హిందుస్థాన్ పెట్రోలియం చేస్తున్న స్వచ్ఛతా కార్యక్రమాలలో కొన్నిటిని మేనేజరు కిరణ్ కుమార్ వివరించారు. ఆ తరువాత కళాసీలకు శాలువాలతో సత్కరించి స్వచ్ఛతా కిట్లను అందజేశారు. కార్యక్రమంలో టికెట్ ఇనస్పెక్టర్ రాజశేఖర్, సాగర్, ప్రసాద్, ఎస్డీఐ ప్రతినిధులు 60 మంది కళాసీలు పాల్గొన్నారు. కార్యక్రమంలో తీసిన కొన్ని ఫోటోలను జతపరచు చున్నాము.

## జర్నలిస్టులతోనే సమాజ ప్రగతి

### మట్టి విగ్రహాలతోనే పర్యావరణానికి మేలు

### వీజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక విగ్రహాలు పంపిణీ



విశాఖపట్నం : సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారని సెంచూరియాన్ వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్ఎన్ రాజు కొనియాడారు. దేశం అభివృద్ధి లో జర్నలిస్టుల ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారన్నారు. సీతమ్మధార వీజేఎఫ్ వినోద వేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు ,వ్రత కల్ప పుస్తకాలు వువ్వులు పండ్లు, మొక్కలు అతిధుల చేతసుల మీదుగా పంపిణీ చేశారు. ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య జిఎస్ఎన్ రాజుతో పాటు బిజెపి నగర అధ్యక్షులు ఎం నాగేంద్ర, స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి తదితరులంతా పాల్గొని జర్నలిస్టుల సేవలను కొనియాడారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా అన్ని పండగలు నిర్వహించిన ఘనత వైజాగ్ జర్నలిస్టుల ఫోరంకే దక్కుతుందన్నారు. విద్య వైద్యంతో పాటు సభ్యులు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని అందువలనే దేశవ్యాప్తంగా విజేఎఫ్ పేరుప్రతిష్టలు సాధించడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి వుందని రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేయాలని నాగేంద్ర కోరారు. స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పర్యావరణానికి మేలు చేసే విధంగా మట్టి వినాయక విగ్రహాలుతోనే ప్రతి ఒక్కరు వినాయకపూజ జరుపుకోవాలని అకాంక్షించారు. గత కొన్నేళ్ళుగా మట్ట వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్‌లో కూడా ఇదే ఒరవడి కొనసాగిస్తామన్నారు. ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యులు సంక్షేమమే ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుందన్నారు.

ప్రభుత్వ ఎంప్లాయిస్ మాదిరిగానే జర్నలిస్టులు కూదా అన్ని పండగలు జరుపుకోవాలన్నది తమ లక్ష్యమన్నారు. జర్నలిస్టుల పిల్లలకు నూరుశాతం రాయితీ ఫీజు రాయితీ సాధించడ, జరిగిందన్నారు. ఇళ్ళ స్థలాల కోసం కృషి చేస్తున్నామని వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి ఈ సమస్యను పరిష్కరించారని కోరతామన్నారు. ఉపాధ్యక్షులు ఆర్ నాగరాజ్‌పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్ం కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరావు, పైలా దివాకర్, డేవిడ్‌రాజ్, శేఖర్‌మంత్రి, వరలక్ష్మీతో పాటు స్నేహంజలి సంస్థ నిర్వహకులు మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులలు హాజరయ్యారు.

## ఫిట్ ఇండియా ఏర్పాట్లు పరిశీలన



శ్రీకాకుళం : జాతీయ క్రీడా దినోత్సవం మరియు ఫిట్ ఇండియా కార్యక్రమం ఏర్పాట్లను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ బుధవారం పరిశీలించారు. ఈ నెల 29 వ తేదీన ఆర్ట్ కాలేజీ సిల్వర్ జూబ్లీ ఆడిటోరియలో ఫిట్ ఇండియా కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు ర్యాలీ, ఫిట్ నెస్, ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం 10గం. నుండి 11.00 గం.ల వరకు ప్రధానమంత్రి ప్రసంగం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ప్రత్యక్షప్రసార ఏర్పాటుకు స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రివర్యులు, జిల్లా కలెక్టరు ఇతర ముఖ్యులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమం ఏర్పాట్లపై తహశీల్దారు ఐ.టి.కుమార్ ,జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. సత్యనారాయణ ఇతర సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొనాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నది ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. ఇందులో భాగంగా మొట్టమొదట కార్యక్రమం ఫిట్ ఇండియా నినాదంతో జరుగుతుందని వివరించారు.

**ఆర్ట్స్ కళాశాలలో పరీక్ష సామగ్రి పంపిణి:**

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల సామగ్రి పంపిణీ కేంద్రంగా ఆర్ట్స్ కళాశాలను నిర్ణయించామని రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ చెప్పారు. శ్రీకాకుళం మండలానికి నియమితులైన పరీక్షల నిర్వహణ అధికారులు, ఇన్విజిలేటర్లు 31వ తేదీ ఉదయం 7 గంటలకు రిపోర్టు చేయాలని అన్నారు. మధ్యాహ్నం సామగ్రి పంపిణీ అనంతరం సాయంత్రం పరీక్షా కేంద్రాలకు సిబ్బంది చేరుకుంటారని ఆయన పేర్కొన్నారు. మండలంలో 68 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని ఆర్డీఒ చెప్పారు. పరీక్షల నిర్వహణ అధికారులు, సిబ్బందిని మండల పరిషత్ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ముందుగా సూచించామని, అయితే రిపోర్టు చేయాల్సిన ప్రదేశాన్ని ఆర్ట్స్ కళాశాలకు మార్పు చేసామని దీనిని గమనించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సెట్‌శ్రీ సి.ఇ.ఒ. వి.వి.ఆర్.ఎస్.మూర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్, డిప్యూటీ తహశీల్దారు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఈఎంజేఏ నూతన కార్యవర్గం ఎన్నిక



విశాఖపట్నం : విశాఖపట్నం ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్, మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నర్సీ పట్నం లో రెండు.రోజులపాటు జర్నలిస్టులకు వృత్తివిద్యా నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈశిక్షణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్ట్ ఎం ఈఎఫ్ఐ అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి, ఐజెయూ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఎపీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశాఖ ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశాఖ నూతన కార్యవర్గ సభ్యులుగా కేసానపల్లి కోటేశ్వంరావు అధ్యక్షునిగా, బి అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా, ఎస్ విజయబాలకుమార్ (విస్సాకుమార్) కోశాధికారిగా, నలుగురు ఉపాధ్యక్షులుగా, ఐదు గురు సంయుక్త కార్యదర్శులుగా, 22మందిని ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబ ర్లుగా ఎన్నుకున్నారు. కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందుజనార్దన్ పర్యవేక్షించారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బాలల రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి



శ్రీకాకుళం : బాలల రక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్ పర్సన్ ఎం.బబిత అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన పథకాలు, అమలుపై సంబంధిత శాఖలతో బుధ వారం సాయంత్రం జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్షించారు. సెప్టెంబర్ 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్, ఏసిడ్ దాడులు, మాదక ద్రవ్యాల నిరోధం, గిరిజన సంక్షేమ పథకాల అమలుపై ప్రధానంగా సమీక్షించారు. సెప్టెంబర్ 14వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారం కావడానికి కృషి చేయాలని పారా లీగల్ వాలంటీర్లు, న్యాయవాదులకు సూచించారు. బ్యాంకింగు, బీమా రంగంలోను, ఇతర రాజీపడదగ్గ కేసులను పరిష్కరించవచ్చన్నారు. ప్రీలిటిగేషన్ కేసులు ముందుగానే సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమీక్షిస్తూ పేదలకు, బడుగు వర్గాలకు ఉద్దేశించిన ప్రతి పథకం, కార్యక్రమం విధిగా అర్హులకు అందాల్సిందేనని అందుకు తగిన విధంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేసారు. జిల్లాలో అనేక అనాథాశ్రమాలు, వృద్దాశ్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని, వాటి నిర్వహణపై పలు రకాల ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు సమయానుసారం తనిఖీలు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అనాథాశ్రమాల్లో చిన్నారులపట్ల సరైన శ్రద్ధ ఉండటం లేదనేది సమాచారం ఉందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సైతం పరిశీలనకు చర్యలు చేపడుతుందని అన్నారు. చిన్నారులు పాఠశాలల నుండి ఆశ్రమాలకు చేరుకునే సమయంలో ఆశ్రమాల్లో ఎవరూ లేకపోవడం కూడా జరుగుతున్నట్లు తెలుస్తుందని చెప్పారు. ఆశ్రమాల్లో ఉన చిన్నారులను వివిధ కార్యక్రమాలకు బయట ప్రాంతాల్లోనూ ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అటువంటివి జరుగుటకు అవకాశం ఉండరాదని ఆమె స్పష్టం చేసారు. ప్రజల్లో మంచి అవగాహన కలిగించాలని అన్నారు. ఆధార్ కార్డులో పుట్టిన తేదీ మార్పు చేసి వివాహ వయస్సు చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు జరగరాదని అన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం ఉండరాదని ఆమె అన్నారు. జిల్లాలో నేర ప్రవృత్తి తక్కువగా ఉన్నప్పటికి వీటిపై అలక్ష్యం చేయరాదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మాదక ద్రవ్యాలపట్ల పోలీసు, సంబంధిత శాఖ పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆమె ఆదేశించారు. గిరిజనులకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపట్ల పారా లీగల్ వాలంటీర్లు అవగాహన కలిగించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో పౌష్టికాహారం, విద్య, వైద్యం వంటి కార్యక్రమాల పట్ల మరింత అవగాహన అవసరమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రసవ సమయంలో ముందుగానే ఆసుపత్రిలో చేర్పించాలని, వారికి అవసరమగు మందులు ఆహారం అందించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయలక్ష్మి, జిల్లా రెవిన్యూ అధికారి కె.నరేంద్ర ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కె.నాగరాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జీవన్ బాబు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డా.బి.సి.హెచ్. అప్పల నాయుడు, వైద్య శాఖ అధికారి డా.కృష్ణమోహన్, జాతీయ బీమా సంస్థ అధికారి ఎస్.మురళి, డ్రగ్స్ సహాయ సంచాలకులు, సంబంధిత అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బషీర్ బాగ్ అమరవీరులకు నివాళి



అచ్యుతాపురం : మండలంలో హరిపాలెం గ్రామంలో బుధవారం సిపిఎం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో బషీర్ బాగ్ అమరవీరులకు ఘనంగా నివాళుర్పించారు . ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కన్వీనర్ రొంగలి రాము మాట్లాడుతూ 19 సంవత్సరాలు క్రితం పెంచిన కరంట్ చార్జీలను నిరసిస్తూ బషీర్ బాగ్ లో అందోళన చేసినవారిపై జరిపిన కాల్పులలో ముగ్గురు మృతిచెందారని ,అనేక మంది గాయపడ్డారన్నారు.

ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుద్దా రంగారావు, సోమునాయుడు ,గణేష్ ,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

**ASTROLOGY**
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

**FINANCE**
స్టేట్/సెంట్రల్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు మాత్రమే. రూ. 30వేల నుండి 3 లక్షల వరకు విశాఖ నుండి విజయవాడ వరకు మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్ (with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**DISTANCE EDUCATION**
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన సబ్జెక్టులను AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19. పరీక్ష తేది : ఏప్రిల్/మే, 2020
7842353237, 9014548285

## ఇళ్ల స్థలాల కోసం ఇంటింటి సర్వే

మాకవరపాలెం : ఇళ్ల స్థలాల పంపిణీకి గ్రామ వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ ఈ నెలాఖరు వరకు వాలంటీర్లు సర్వే నిర్వహించి స్థలాలు లేని వారి నుంచి తీసుకున్న దరఖాస్తులను తమకు అందజేస్తారన్నారు. వాటిపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. వాటిపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అలాగే ఈకేవైసి విషయంలో కూడా గడువు ఏమీ లేనందున రేషన్ కార్డుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

### ఈనెల 31 నుండి పీర్‌పంజాలో
## శ్రీశ్రీశ్రీ హజరతన మౌలాలీ మొహరం ఉత్సవాలు

యానాం : మల్లాడి కృష్ణారావు ప్రోత్సాహంతో నిర్వహిస్తున్న పీర్ పంజాలో శ్రీశ్రీశ్రీ హజరతన మౌలాలీ మొహరం ఉత్సవములు 31.08.2019 నుండి నిర్వహిస్తున్నాము. కమిటీ సమావేశంలో ఈ సంవత్సరం మొహర్రం' వేడుకలను అత్యంత వైభవముగా నిర్వహించాలని నిర్ణయించడమైనది.ది. 31-08-2019 శనివారం కమిటి గౌరవ అధ్యక్షులు శ్రీమల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా మౌలా అలీ గారి జెండా ఆవిష్కరణ కార్యక్రమము. ది. 04-09-2019 బుధవారం సాయంత్రం 4 గంలకు ఖురాన్ పఠనం ది. 06-09-2019 శుక్రవారం రాత్రి 7 గంలకు నిప్పులగుండం కార్యక్రమం ది. 08-09-2019 ఆదివారం సాయంత్రం 4 గంలకు ఇమామ్ ఖానంగా యానాం పట్టణములో గుర్రంపై ఊరేగింపు ది. 09-09-2019 సోమవారం సాయంత్రం 4 గంలకు ఇమాం హస్సేన్, ఇమాం హుస్సేన్, ఇమాం లాల్ సాహెబ్, యానాం పీర్లు అందరి తరపున ఊరేగింపు కార్యక్రమము ది.10-09-2019 మంగళవారం సాయంత్రం 4 గంలకు మొహరం పండుగ సందర్భముగా షహదత్ గుమ్మటం ఊరేగింపు మౌలాఅలీ వారి భక్తులు, ప్రజానీకం ఈ ఉత్సవములో పాల్గొని మౌల అలీ వారి ఆశీస్సులు పొందాలని కోరుచున్నాము. ఈ సమావేశంలో ప్రెసిడెంట్: మహ్మద గౌస్ మోహిద్దీన్, వైస్-ప్రెసిడెంట్ దంగేటి వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ : ఎస్.కె.ఎ.ఎస్. ఎన్. నవాజ్, సెక్రటరీ: ఎమ్.డి.వజీర్, కన్వీనర్ : చింతా అప్పారావు, క్యాషియర్: ఎస్. ఎస్. రిజ్వాన్, జాయింట్ సెక్రటరీ: నాటి సూర్యనారాయణ మరియు కమిటీ సభ్యులు, ముజావర్లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వరినాట్లు


. నారు తీస్తున్న కూలీలు

కోటవురట్ల : మండలంలో వరి నాట్లు చివరి దశలో ముమ్మరంగా జరుగుతున్నాయి. యండపల్లిలో ఏలేరు కాలువలోని నీటి సాయంతో రైతులు వరినాట్లు వేస్తున్నారు. వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. సుదూరంలో ఉన్న మోటార్ల నుంచి పైపుల ద్వారా సాగునీటిని తెచ్చుకుంటూ వరినాట్లు వేస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు సుమారు 700 హెక్టార్లలో వరినాట్లు పడినట్లు వ్యవసాయాధికారి సోమశేఖర్ తెలిపారు. వర్షాలు పడితే మరో వంద హెక్టార్లలో నాట్లు పడే అవకాశం ఉందన్నారు.

## సహకార బ్యాంకులపై పరిశోధనకు వీఆర్ఎస్ బాబుకు పిహెచ్‌డి అవార్డు



సాగర్‌నగర్ : జిల్లా సహకార బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల పనితీరు, ఉద్యోగ విధుల పట్ల వారి సంతృప్తి స్థాయి, బ్యాంకు పనితీరుపై ప్రభావం అనే అంశంపై జరిపిన అధ్యయనానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వై.వి.ఆర్.ఎస్. బాబుకు పిహెచ్‌డి ప్రకటించింది. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఎస్. అప్పారావు పర్యవేక్షణలో తన అధ్యయనం జరిపినట్లు వై.వి.ఆర్.ఎస్.బాబు తెలిపారు. కేంద్ర సహకార బ్యాంకులలో ఉద్యోగస్తులు సంతృప్తికరమైన వాతావరణంలో పనిచేయడం ద్వారా బ్యాంకు సేవలు ఖాతాదారుల అభినందనలు అందుకుంటున్నాయని ఆయన వెల్లడించారు.

**CHANGE OF NAME**
I, VINTA SYAMALA DEVI
Resident of
37-12-57/A, NGGO'S COLONY,P R GARDENS, VISAKHAPATNAM District, AP
do hereby declared that changed my old name VINTA SYAMALA DEVI to new name SIDDAREDDY SYAMALA
I request all to consider my name SIDDAREDDY SYAMALA W/O SIDDAREDDY SRINIVASULU REDDY

**CHANGE OF NAME**
I, KORUBELLI APPLA RAJU S/O KORUBELLI APPALA NAIDU
Resident of
2-27, GAVARAPALEM, LAKSHMI PURAM, PENDURTHI VISAKHAPATNAM District, AP
do hereby declared that changed my old name KORUBELLI APPLA RAJU S/O KORUBELLI APPALA NAIDU to new name KORIBILLI APPALA RAJU S/O KORIBILLI APPALA NAIDU
I request all to consider my name KORIBILLI APPALA RAJU S/O KORIBILLI APPALA NAIDU

# ప్రతిభ విద్యాలయంలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక ప్రతిభా విద్యాలయం పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తెలుగుభాషా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు విద్యాలయ కరస్పాండెంట్ ఆదిరెడ్డి.రమణ ప్రిన్సిపాల్ అన్సిజోసఫ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులచే పలు జానపద గేయాలు, కోలాటాలు, కూచిపూడి నృత్యం, భరత్‌నాట్యం, దింసా నృత్యం మరియు తెలుగుతల్లి పలు తెలుగు కవుల వేషధారణతో పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆదిరెడ్డి.రమణ మాట్లాడుతూ దేశభాషలు అన్నింటి కంటే తెలుగుభాష గొప్పదని చాటి చెప్పారు. తెలుగు వ్యవహారిక భాషా పితామహులు గిడుగు. వెంకటరామ్మూర్తి దినోత్సవం రోజున



తెలుగుభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశంలో ఎన్నో భాషలు ఉన్నాయి. ఈ కాలంలో పిల్లలు మాతృభాషను కించపరిచ రాదు ఇంగ్లీషు, హిందీ ఇతర భాషలు నేర్చుకోవాలి. కానీ తెలుగు భాషను గౌరవించాలి.

ఏ దేశం వెళ్లినా ఏ ప్రాంతం వెళ్లినా తెలుగు భాషను ఎప్పుడూ మరచిపోరాదని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్సిజోసఫ్ చిన్నారులకు మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో
# ప్రతిభ విద్యాలయానికి ద్వితీయ స్థానం



సబ్బవరం : జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ విద్యాలయానికి ద్వితీయ స్థానం దక్కింది. నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా బాస్కెట్ బాల్ పోటీలు చంద్రంపాలెం జెడ్పిహెచ్ స్కూల్‌లో 26,27 తేదీల్లో జరిగాయి. ఈ పోటీలలో సబ్బవరం ప్రతిభ విద్యా లయం స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధిం చగా బాలురు తృతీయ స్థానం సాధించారు. వీరిని స్కూల్ కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ మేడమ్ విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ మాట్లాడుతూ బాస్కెట్ బాల్ పోటీలలో ఇంకా మెల కువలు బాగా నేర్చుకుని మన విద్యాలయానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థినీ, విద్యా ర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతీ సర్వే నెంబర్, భూములుపై సర్వే రాల్లు పరిశీలన


వంకాయపాలెం గ్రామంలో సర్వేరాల్లును పరిశీలిస్తున్న పాడేరు డెప్యూటీ ఇనస్పెక్టరు సర్వేయర్ ప్రసాద్, అనంతగిరి మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో శంకర్రావు తదితరులు

అనంతగిరి : రెవిన్యూ రికార్డులు లో భూములు హద్దులను తెలిపే సర్వే రాళ్లు భూమిపై సరిగా ఉన్నావా లేదా అన్న అంశముపై పాడేరు డివిజన్ వ్యాప్తంగా రీసర్వే జరుపుతున్నట్లుగా పాడేరు డెప్యూటీ ఇనస్పెక్టరు సర్వేయర్ ప్రసాద్ అన్నారు డివిజన్ లో గల 11మండలాలలో మండలం నకు రెండు గ్రామాల ను ఎంపిక చేసి మొత్తం 11మండ లాలకు 22గ్రామాలను సర్వే చేపడు తున్నట్లు అందులో భాగంగానే అనంతగిరి మండ లంలో చిలకల గెడ్డ పంచాయతీలో ,ఒరక ఒడ్డు, వంకాయ పాలెం గ్రామంలో,అన్ని భూములకు రీసర్వే చేపడు తీసుకున్నామని ఆయన తెలిపారు ఈమేరకు సర్వే నిర్వహించి పై అధికారులకు సమగ్ర నివేదికను పిస్తా మని ఆయన తెలిపారు.

ఈయన తో పాటు అనంతగిరి మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వెలుగు సర్వేయర్ దేవదాసు, చిలకల గెడ్డ విలేజ్ రెవిన్యూ అధికారి పఠాసు శంకర్రావు , విఆర్‌ఎ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలి
### అదే జగన్మోహన్‌రెడ్డి ఆశయం : వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్


అనంతగిరి వైసీపీ మండల పార్టీ నాయకులు ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం

అనంతగిరి : మండలం లోని పెదబిడ్డ పంచాయతీ పులుసు మామిడి, లొంగు పర్తి, పంచా యతీలలో బుధవారం అనంతగిరి వైసీపీ మండల పార్టీ కమిటీ, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి ఆనంద్ ఆధ్వర్యంలో పర్యటన చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందివ్వాలని కొత్తగా ఏర్పడిన గ్రామ వాలంటీర్లకు సూచించారు ఈకార్య క్రమంలో వైసీపి సీనియర్ నాయకులు, దూరు గంగన్నదొర, పెదబిడ్డ మాజీ సర్పంచ్ స్వామి, కొండిబ వైసీపీ నాయకులు, సుబ్బారావు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగి సూరప్పడుకు పెన్షన్ అందజేయాలి

పెదవాల్తేరు : గత కొంతకాలంగా 4 సంవత్సరాల నుండి డా.సూరప్పడు ఆచార్య విశ్రాంతి ఉద్యోగికి నేటి వరకు పెన్షన్ మరియు మరి ఏ ఇతర బెనిఫిట్స్ రిటైరైన మొత్తం సొమ్మును ఆ వ్యక్తికి ఆంధ్రాయూనివర్శిటీ యాజమాన్యం అందజేయలేదు. విశ్రాంతి ఉద్యోగిగా 10 సం॥రాలు అయినప్పటికీ నేటికి ఆయా మొత్తం సొమ్మును అందజేయలేదు. 4 సం॥రాల నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనే జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద నిరాహారదీక్ష చేస్తున్నారు. నేటి వరకు చర్చలుకైనా కనీసం పిలువలేదు. నిన్న జరిగిన సభలో లోక్‌జనశక్తి పార్టీ తరపున రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి పద్మావతి, జిల్లా అధ్యక్షులు పి.శ్యాంసన్ తదితరులు హాజరుకాగా ప్రొఫెసర్ ఎస్.సూరప్పడుకి సంపూర్ణ మద్దతుని ప్రకటిస్తున్నాము. గల్లీ నుండి ఢిల్లీ వరకు జాతీయ నాయకులై అన్నీ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలు కలుపుకుని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, ఇకనైనా చర్చలుకై పిలిచి సెటిల్‌మెంట్లు చేస్తారని, రావలసిన బకాయిలు స్వయంగా చెల్లించాలని, లోక్ జనశక్తి పార్టీ తరపున కోరుచున్నాము.

### ప్రియురాలిపై కత్తితో
# దాడి చేసిన ఉన్మాది
### నిర్లక్ష్యం చేస్తుంది అనే అనుమానంతో హత్యాయత్నం



అనకాపల్లి : తనను నిర్లక్ష్యం చేస్తుందనే కారణంతో ఓ ప్రేమోన్మాది ప్రియురాలిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం పట్టణంలో కలకలం రేపింది. పట్టణ ఎస్ఐలు స్వీటీ, చక్రధర్ లు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక భీమిని గుమ్మం ప్రాంతానికి చెందిన పొట్ల క ృష్ణ రామచంద్ర థియేటర్ పెట్రోల్ బంక్ పక్కన చిన్న పాన్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. క ృష్ణ కు కొడుకు ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె యశోద భార్గవి (18) స్థానిక డి వి ఎన్ డిగ్రీ కళాశాల లో ప్రధమ సంవత్సరం చదువుతోంది. అదే ప్రాంతానికి చెందిన కంద లాడ సాయి అనే యువకుడి తో పరిచయం ఉంది. ఈ పరిచయం ప్రేమగా మారిన నేపథ్యంలో సాయి భార్గవి తో పెళ్లి చేయమని ఇరు కుటుంబాల పై ఒత్తిడి తీసుకురాగా భార్గవి తల్లిదండ్రులు ఏదో ఒక ఉద్యోగం సంపాదించాక పెళ్లి చేస్తామని తెలిపారు. దీనితో ఉద్యోగం దొరికే వరకు దూరంగా ఉండాలని భార్గవి తల్లిదండ్రులు సాయి ని హెచ్చరించారు. ఇదే సమయంలో కాలేజీ కి వెళ్తున్న భార్గవి సాయి తో మాట్లాడటం పూర్తిగా తగ్గించడం తో జీర్ణించుకో లేని సాయి కొద్ది రోజుల క్రితం భార్గవి పై తీసుకురాగా ఆమె కుటుంబ సభ్యులకు తెలపడంతో సాయి కి వార్నింగ్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ ఘటనతో సాయి భార్గవి పై కసి పెంచు కావడమే కాకుండా వేరే యువకుడి తో చనువు గా ఉందనే అనుమానం పెంచు కొని బుధవారం సాయంత్రం 4.30 గంటల సమయంలో కళాశాల నుండి భార్గవి బయటకు వచ్చే వరకు వేచి ఉన్నాడు. భార్గవి కళాశాల నుండి బయటకు రాగానే తనని వెంబడించి న సాయి రామచంద్ర సినిమా హాల్ వద్దకు రాగానే తన వెంట తెచ్చుకున్న కత్తి తో భార్గవి మెడ, పక్క బాగం లో దాడి చేశాడు. గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులు స్పృహ కోల్పోయిన భార్గవి ని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అలాగే నిందితుడు సాయి ని పట్టుకుని దేహ శుద్ధి చేసి పోలీస్ ల కు అప్పగించారు. భార్గవి స్టేట్మెంట్ ను రికార్డు చేసుకుని కేసు నమోదు చేశామని, భార్గవి ని మెరుగైన వైద్యం కోసం విశాఖ లో ని కే జి %ఫ్ర% కు తరలిం చామని ఎస్ ఐ లు స్వీట్, చక్రధర్ లు తెలిపారు.

### యువతీ యువకులు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి
### పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప




పెద్దాపురం : యువతీ యువకులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోను చురుకుగా పాల్గొనాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.స్థానిక జవహర్ నవోదయ స్కూల్ ఆవరణలో తూర్పు గోదావరి జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో పెద్దాపురం డివిజన్ స్థాయి యువజనోత్సవాల కార్యక్రమాన్ని శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, సీఈవో బి.విజయ భాస్కర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చదువుతోపాటు క్రీడలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే యువతీ యువకుల టాలెంట్ ను గుర్తించడానికి ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే యువతీ యువకులు ఉద్యోగాల ఇంటర్వ్యూలలో నిర్భయంగా పాల్గొని విజయం సాధిస్తున్నారని తెలిపారు.గతంలో యువకులు మాత్రమే అన్ని రంగాల్లోనూ పాల్గొనే వారని, ప్రస్తుత సమాజంలో యువతులు కూడా యువకులతో సమానంగా అన్ని రంగాల్లోనూ పాల్గొని ఉన్నతమైన స్థానాన్ని అందుకుంటున్నారని అన్నారు. ఇటీవలే టెన్నిస్ క్రీడాకారిణి సింధు ప్రపంచ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఏ ప్రభుత్వాలు అయినా సమాజానికి ఉపయోగపడే ప్రయోజనాలు ఏర్పాటు చేస్తాయని, అందులో భాగంగానే యువజనోత్సవాలు ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్రంలో, జిల్లాలోనే మొదటిగా పెద్దాపురంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే యువతీ యువకులు ప్రధమ స్థానంలో వస్తే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయిలోనూ పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి యువత యువకులు ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని వారి టాలెంట్ ను బయటకు తీయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో విజయభాస్కర్ మాట్లాడుతూ యువతీయువకులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకునేందుకు వీలుగా యువజనోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సుగల యువతీయువకులకు వివిధ సాంస్కృతిక అంశాలలో డివిజన్ స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.వీటిలో శాస్త్రీయనృత్యం,శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ వాయిద్య పరికరాలు,జానపద గేయాలు, జానపద నృత్యం, తదితర అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# మీటర్ రీడర్స్‌కు ఫీస్‌రేట్ విధానం రద్దు చేయాలి




**- ఉద్యోగభద్రత కల్పించాలి.**

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు**

ఎపిఇపిడిసిఎల్ మీటర్ రీడర్స్‌కు ఫీస్‌రేట్ విధానం రద్దు చేసి నెలవారి జీతాలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, సమానపనికి సమానవేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు డిమాండ్ చేసారు.

ఎపిఇపిడిసిఎల్ మీటర్‌రీడర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీస్‌లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యవక్తలుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరసింగరావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.బాలకాశి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో ప్రభుత్వం సంస్కరణలను చాలా వేగంగా అమలు చేస్తుందని, దీని వలన ప్రజల మీద భారాలు, సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, మీటర్ రీడర్స్ యొక్క ఉద్యోగభద్రతకు ముప్పు వాటిల్లబోతుందన్నారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమానపనికి సమానవేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు కావటం లేదన్నారు. అత్యంత ప్రమాదాల మధ్య వీరు పనిచేస్తున్నారని, వీరికి ఏవిధమైన భద్రత లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తుందని దీనివలన మీటర్ రీడర్లు ఉద్యోగాలు కోల్పోయే ప్రమదాముందన్నారు. వీరందరికీ విద్యుత్‌సంస్థలో ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన గ్రామ, వార్డు సచివాలయ జెఎల్‌ఎం గ్రేడ్-2 పోస్టులకు మీటర్‌రీడర్స్‌కు వెయిటేజి ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. కేంద్రంలో బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా 44 కార్మికచట్టాలను 4లేబర్ కోడ్స్‌గా మార్పు చేసిందన్నారు. దీనివలన కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మెచేసే హక్కు, కనీసవేతనాలు పొందేహక్కు కోల్పోతారన్నారు. కార్మికులకు కనీసవేతనం 18వేల రూపాయలు తక్కువలేకుండా చెల్లించాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు.

ఈ సభలో ఎస్‌పిడిసిఎల్ మీటర్‌రీడర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె.వల్లి, మోసా, ఎపిఇపిడిసిఎల్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వి.సత్యనారాయణ, పి.వి.జి.డి.ప్రసాద్, ప్రేమ చంద్రశేఖర్, సత్యారావు మరియు సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ తదితరులు ప్రసంగించారు.

అనంతరం ఎపిఇపిడిసిఎల్ మీటర్‌రీడర్స్ యూనియన్ డిస్కాం (కంపెనీ)కి అధ్యక్షులుగా ఎల్.రామకృష్ణ, ప్రధానకార్యదర్శిగా కె.ఎస్.డి.శివారెడ్డి, కోశాధికారిగా ఎస్.కె.సుభాన్ మరియు 12మంది ఆఫీస్ బేరర్స్‌తో కలిపి 37మందితోను, విశాఖ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా డి.వి.రాజు, ప్రధానకార్యదర్శిగా వి.శ్రీనివాస్, కోశాధికారిగా ఎస్.శ్రీనివాస్‌లతో 15మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుండి ఎంపిక చేసిన 250మంది ప్రతినిధులు హాజరయ్యారు.

## అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలి: దళిత ప్రజావేదిక




కాకినాడ: అర్హులైన ప్రతీయువకునికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధి కృషి చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డిఎస్. సునీతను దళిత ప్రజా చైతన్య వేదిక కోరింది.వేదిక జిల్లా అధ్యక్షుడు నక్కా చిట్టిబాబు దంపతులు సునీతను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు ఈడీ సనీతతో మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన నిరుపేద యువకులు ఎంతో మంది ఉన్నారని వారికి రుణాలు అందించి సహాయ పడాలని కోరారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందుతున్న పథకాలను ప్రచారం చేయాలని నక్కా చిట్టిబాబు దంపతులు ఈడీ సునీతను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి



కాకినాడ: జగన్ ప్రభుత్వం నుంచి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటుంది అభివృద్ధిగాని అనిశ్చితి కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. గడిచిన మూడు మాసాలుగా జగన్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా ఉందని అన్నారు. టిడిపి ప్రభుత్వం చేసిన అవినీతిని సాక్షాలతో వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారని అయితే ఆ ముసుగులో అభివృద్ధిని వెనక్కి నెట్టటం సమంజసం కాదని అన్నారు. రాజధాని భూములు, పోలవరం పనులు, నీరు-చెట్టు వంటి పథకాలు, ఇసుక ఇటువంటి అనేక అంశాలలో టిడిపి ప్రభుత్వం వేల కోట్ల కుంభకోణం చేసిందని వాటి సమగ్ర వివరాలు బడాబాబులు నొక్కిన సొమ్ము పూర్తి వివరాలతో జగన్ ప్రభుత్వం బయటపెట్టి ఖజానాకు జమ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ప్రక్రియలో రోజుకో ప్రకటన చేస్తూ వివిధ రంగాలు కుదేలయే విధంగా ప్రజలు అయోమయానికి గురి అయ్యే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే రాష్ట్రం ఆర్థికంగా నష్టపోతుందన్నారు. గత ప్రభుత్వం జిల్లాల వారీగా ఇచ్చిన అభివృద్ధి ప్రణాళికలను ఏ మాత్రం అమలు చేయలేదని అయితే జగన్ ప్రభుత్వ ప్రణాళిక ఏంటో నిర్దిష్టంగా చెప్పాలన్నారు. రాష్ట్ర సమగ్ర అభివ ృద్ధి, ఆర్థికవృద్ధి, ఉద్యోగ కల్పన, విద్య, వైద్యం, మౌలిక వసతులు, రాజధాని మరియు పోలవరం వంటి కీలక అంశాల మీద రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళికను నిర్దుష్టమైన అభిప్రాయాన్ని వెల్లడించాలని రవికిరణ్ డిమాండ్ చేశారు.

## మట్టి విగ్రహాలను పూజించండి :డా.మానికి రెడ్డి



కాకినాడ : వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడినవారవుతారని మానికిరెడ్డి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డా.మానికిరెడ్డి సత్యనారాయణ అన్నారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ప్లాస్టర్ ఆఫ్ ఫారీస్‌తో రంగులు వేసిన విగ్రహాలు త్వరగా నీటిలో కరగవనివాటిద్వారా కెమికల్స్ నీటిలో చేరి కలుషితమయ్యి అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. నీటిలో త్వరితంగా కరిగే మట్టి వినాయక విగ్రహాలు పూజించాలన్నారు.జిల్లాలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోగల డిగ్రీ కళాశాలల జాతీయ సేవాపధకం(ఎన్ఎస్-ఎస్) వాలంటీర్లు సంఘటితంగా పట్టి విగ్రహాల ప్రాముఖ్యత...ప్లాస్టాఫ్ పారీస్ విగ్రహాలవలన కలిగే నష్టాలపై ప్రజాల్లో అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు.

## ప్రజాసాధికార సర్వేకు తప్పని అగచాట్లు

భీమునిపట్నం: ప్రజాసాధికార సర్వే కోసం ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ప్రజా సాధికార సర్వేలో ఒకవేళ నమోదు కాకపోతే ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ పథకాలు రావనే ఉద్దేశంతో ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గ్రామాలు వారిగా, గ్రామంలో గ్రామ అదికారులు ద్వారా ఎన్ రోల్మెంట్ చేస్తే బాగుంటుందనీ ప్రజలు కోరుతున్నారు. అన్ని గ్రామాలు నుంచి ఒకే దగ్గరకు రావడం వలన ఎక్కువగా రద్ధీ గా వుండి ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



నాతవరం: వినాయక చవితి నేపథ్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసే విగ్రహాలకు సంబంధించి స్థానిక పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విగ్రహాలను ప్రతిష్టించిన చోట మైక్ సెట్‌ల ఏర్పాటు కోసం సమీపంలోని మీ సేవా కేంద్రాల్లో అనుమతి పత్రం పొందాలన్నారు. దరఖాస్తులో విగ్రహాలు ఏర్పాటు చేసే స్థలం, విగ్రహాల ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, కమిటీ సభ్యుల వివరాలను అందించాలన్నారు. అనుమతులు పొందిన తర్వాత తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# క్రీడలతోనే శారీరధారుఢ్యం



కాకినాడరూరల్: క్రీడలతోనే శారీర ధారుడ్యం... మానసికోల్లాసం కలుగుతుందని పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిఎన్‌వి.సత్యనారాయణ అన్నారు.ఆగష్టు29 న జాతీయ క్రీడాదినోత్సవం జరుగపుకొంటారని దీనిని పురస్కరించుకొని తమ పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించామన్నారు.

ఈ పోటీలలో 6 బాలురు,6 బాలికల జట్లు పాల్గొన్నాయని ,ఈ క్రీడలు లీగ్‌కమ్ నాకవుట్ పద్దతిలో జరిగాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బివివిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు.ఈ పోటీలలో ఐ.పోలవరం మండలం జి.వేమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధమ స్థానం,రావులపాలెం, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు ద్వితీయ స్థానం, పెద్దాపురప్పాడు జెడ్పీఉన్నత పాఠశాలకు తృతీయస్థానం, అలాగే బాలికల విభాగంలో జెడ్పీఉన్నత పాఠశాల పెద్దాపురప్పాడు ప్రధమస్థానం,ద్వితీయస్థానం జి.వేమవరం, రావులపాలెం జెడ్పీఉన్నతపాఠశాల తృతీయస్థానం కైవసం చేసుకున్నారన్నారు. గెలుపొందిన జట్లకు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ బహుమతులు అందజేసారు. వ్యాయామ ఉపాధ్యాయులు రామ్ ప్రసాద్,రవి,చందన,శ్రీహరి పాల్గొన్నారు.

## ఏరియా పాస్టర్స్ ఫెలోషిప్ కోర్ కమిటీ కార్యవర్గం ఎన్నిక



నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గ ఏరియా ఫాస్టర్స్ ఫెలోషిప్, కోర్ కమిటీ కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఇశ్రాయేల్(ఏటిగైరంపేట), వైస్ ప్రెసిడెంట్ బి.జాన్‌బాబు(పాతకేడిపేట), సెక్రటరీ వి.ప్రసాద్(నర్సీపట్నం), జాయింట్ సెక్రటరీ జి.రాజేష్, ట్రజరల్ జి.యోహాను(బుచ్చంపేట), జాయింట్ ట్రెజరర్ ఎల్.సాయి(పెదబడ్డేపల్లి), కోఆర్డినేటర్ సిహెచ్.యోహాను(నర్సీపట్నం) ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపై హైందవ, క్రైస్తవ పెద్దలు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి వర్థిల్లాలని, క్రైస్తవ, హైందవ సమాజమునకు సాంఘిక సేవలు అందించుటకు, సర్వమతాల ప్రజలు శాంతి, సమాధానంతో సుఖంగా ఉండాలని ప్రార్ధనలు చేశారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్, టెన్నికాయిట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నర్సీపట్నం: గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్శిటీలో ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయిపోటీలు పోటీల్లో నర్సీపట్నం గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థి టి.గోపాలకృష్ణ లాంగ్ జంప్ ఈవెంట్‌లో 6.20మీటర్లు దూకి ప్రధమ స్థానం సాధించారు.

వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఈ విద్యార్థి ఎంపికయ్యారు.

అదే విధంగా ఈ నెల 20న అనకాపల్లి జివిఎంసి హైస్కూల్‌లో నిర్వహించిన సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.పవన్‌కుమార్ ప్రధమ స్థానం, ఎస్.శివ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సాల్మన్‌రాజు అభినందించారు.

## గిరిజన, తమిళ, కన్నడ, ఒరియా భాషలపై పోటీలు



నర్సీపట్నం: మానవ వనరుల మంత్రిత్వ శాఖ, సర్వశిక్షా అభియాన్ వారి ఆదేశాల మేరకు భాషోత్సవాలు 2019-2020 మూడో రోజు బుధవారం నర్సీపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గిరిజన, తమిళ, కన్నడ, ఒరియా భాషలకు సంబంధించిన నృత్యం, స్టోరీ టెల్లింగ్, డిబేట్, రైమ్స్ నాటికలు వంటి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టార్ అచ్యుతం, విశాఖ జిల్లా సర్వశిక్షా అభియాన్ ఎఎల్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ లెక్కల గిరిధర్ మాట్లాడుతూ మాతృభాషతో పాటు ఇతర భాషలైన గిరిజన, తమిళ, కన్నడ, ఒరియా భాషలను విద్యార్థులందరూ ఇష్టంగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లుగా అళ్ల వరప్రసాద్, కనకరాజులు వ్యవహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు రుత్తల రాజాచంద్ర, పి.వెంకట్రావు, ఎం.లోకేష్, ఎం.అమృతవర్షిణి, సిహెచ్.రామలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బలిరెడ్డిని కలసిన షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయకులు



చోడవరం-చోడవరం చక్కెర కర్మాగారంలో ఇటీవల నిర్వహించిన కార్మిక యూనియన్ ఎన్నికలలో మూడవ సారి హ్యాట్రిక్ విజయం సాధించిన షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు రాష్ట్ర మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావును మంగళవారం రాత్రి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా బలిరెడ్డి సత్యారావు కేక్ కట్‌చేసి రామునాయుడుకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఫ్యాక్టరీ అభివృద్ది పథంలో నడిపించేందుకు కార్మికులు కృషి చేయాలని రామునాయుడుకు సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.ఎస్.నాయుడు, అధ్యక్షులు రాయి సూరిబాబు, కనిశెట్టి ఈశ్వరరావు,దేవరపల్లి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం ఇంటింటి సర్వే

**మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి**

మాకవరపాలెం: ఇళ్ల స్థలాల పంపిణీకి గ్రామ వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలోనూ ఈ నెలాఖరు వరకు వాలంటీర్లు సర్వే నిర్వహించి స్థలాలు లేని వారి నుంచి తీసుకున్న దరఖాస్తులను తమకు అందజేస్తారన్నారు. వాటిపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. వాటిపై విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అలాగే ఈకేవైసి విషయంలో కూడా గడువు ఏమీ లేనందున రేషన్ కార్డుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

భీమునిపట్నం: శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవాలయం కొండ ప్రాంతంలో కుమ్మరిపాలెం సర్వే నెంబర్ 87 లో కొంత భాగాన్ని అజ్ఞాత వ్యక్తులు చదును చేశారు. ఆ స్థలాన్ని కబ్జా చేయడానికి ఎవరో ప్రయత్నిస్తున్నట్టుగా వైసిపి నాయుకులు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరీక్షించారు. ఇటువంటి కబ్జాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. ఇందులో ఆర్ ఐ రామకృష్ణ, వైసిపి నాయుకులు పాల్గొన్నారు.



# పిల్లల పెంపకంలో రోజుకు రెండుగంటలు సమయం కేటాయించాలి



భీమునిపట్నం: పిల్లల పెంపకంలో రోజుకు కనీసం రెండు గంటలైన కేటాయించాలనీ న్యూరోసైకాట్రిస్ట్ బి.రమేష్ బాబు అన్నారు. ఎస్.ఒ.ఎస్. కుటుంబ బలోపేతం కార్యక్రమం వారు స్థానిక తోటవీధిలో కకళ్యాణ మండపం లో జరిగింది.

ఇందులో భాగంగా కుమ్మరిపాలెం, మూలకుద్దు మహిళలకు పేరెంట్ స్కిల్స్ నైపుణ్యం పేరిట ఒక్క రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా బి.రమేష్ బాబు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ప్రతీరోజు రెండు గంటల సమయం కేటాయించి వారితో మాట్లాడాలని అన్నారు. సీరియల్స్ కు,మొబైల్ లకు దూరంగా ఉంచితే వారు అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు.బాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.సీతారాం మాట్లాడుతూ తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా ఉండుట వలన పిల్లలు తల్లుల తో స్వేచ్ఛగా మాట్లాడలేకపోతున్నారనీ, బయట జరిగిన సంఘటనలు చెప్పలేకపోతున్నారనీ అన్నారు.

అనంతరం సుమారు 107మంది పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం ను అందించారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ దుర్గరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సురేష్,శ్రీనివాస్,యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం కోసం మేము సైతం అంటూ చిప్పాడ యువకులు



భీమునిపట్నం: పర్యావరణం కోసం మేము సైతం అంటూ చిప్పాడ యువకులు శ్రీ వినాయక వనానికి శ్రీకారం చుట్టారు..ఈ వనం లో ఏకావింశతి 21 ఔషధ మొక్కలు నాటి వాటి మధ్యలో విఘ్నేశ్వరుని విగ్రహం ప్రతిష్ట చేయను న్నారు.దానికి సంబంధించిన వాల్ పేపర్ ను బుదవారం సుత్తమ్మ గుడి ఆవరణ లో విడుదల చేసారు.ఆలయ కమిటీ సభ్యులు ,మనఊరు మనకుటుంభం సంఘ సభ్యులు గ్రామ పెద్దలు ఈ ఆవిష్కరణలో పాల్గొన్నారు. భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గం ఇన్ చార్జ్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ముత్తంశెట్టి మహేష్ ని భీమిలి వై కాపా క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువ పూలదండలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, భీమిలి జోన్, బిసి .సెల్ అధ్యక్షుడు వాసుపల్లి కొండబాబు, సీనియర్ నాయకులు మైలపల్లి షణ్ముఖరావు , రామలక్ష్మణ్ ,అక్కరమాని రామునాయుడు,వ్యాపారవేత్త దుర్గా. మురళి,మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు



భీమునిపట్నం: తగరపువలస లో గల ఎరువుల దుకాణాలను భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు చదలవాడ సుబ్రమణ్యం మరియు వ్యవసాయశాఖ అధికారిణి సి.హెచ్. సంధ్యా రత్నప్రభ తనిఖీలలో బాగంగా యూరియ మరియు ఇతర ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు,మండలం లోని మూడు షాపులలో 44 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాదని యూరియ కి ఎటువంటి కొరత లేదని,యూరియ డీలర్లకు తగు సూచనలు ఇస్తూ యూరియ మరియు ఇతర ఎరువులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని లేనిచో కటిన చర్యలు తప్పవని తెలిపారు.

# 14 వార్డ్‌లో పర్యటించిన జోనల్ కమీషనర్



భీమునిపట్నం: స్థానిక 14 వార్డ్ జీ వి ఎం సి ప్రాదమిక పాటశాల రాయిప్పాలెం లో భీమిలి జోనల్ కమీషనర్ సి హెచ్ గోవిందరావు ఆద్వర్యంలో పాటశాల హెచ్ ఎం రెడ్డిపల్లి.అప్పలరాజు,విద్యార్థులు జీ విఎంసి సిబ్బంది కలిసి స్వచ్ఛ సర్వేక్షన ర్యాలీ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.వార్డ్ మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వాడవద్దని ,నిల్వ ఉన్న కాలువలు,మురికిగుంటలలో దోమలు చేరడం వలన మలేరియా డెంగ్యూ వ్యాధులు వస్తున్నాయని దోమలు రాకుండా దోమతెరలు ,దోమనివారణ మందులు వాడమని కమీషనర్ సూచించారు.ఈ కార్యక్రమం లో జీ వి ఎం సి సూపర్ వైజర్ పైడిరాజు,రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

భీమునిపట్నం: ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వీరిలో ముగ్గురు ఎంపికయ్యారు.వీటిలో మొదటి బహుమతి పండిట్ నెహ్రూ టీం, రెండవ బహుమతి లాల్ బహదూర్ శాస్త్రి టీం కి, మూడవ బహుమతి ఇందిరా గాంధీ టీం సెలక్ట్ అయ్యాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆదర్శ హిందీ ప్రేమీమండలి గౌరవ అధ్యక్షులు గంటానూకరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు గుణగణాలు, ఆయన విశిష్టతను గురించి విద్యార్థులకు తెలిపారు. ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ ఈ నెల 29 అనగా గురువారం వ్యక్తృత్వ పోటీలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. అనంతరం బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# ఎన్టీఆర్ నివాస గృహసముదాయంలో నీటి సమస్యలను పరిష్కరించండి



సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డు అల్లూరిసీతారామరాజు కాలనీలో గల ఎన్టీఆర్ గృహసముదాయంలో నివాసితులు ఏదుర్కోంటున్న నీటి సమస్యలను పరిష్కరించాలని నేషనల్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ యువజన విభాగం జాతీయ కార్యదర్శి అనపర్తి సైదా సుదర్శన్ డిమాండ్ చేసారు. బుధవారం కాలనీలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహసముదా యంలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నాయని అయితే వారికి త్రాగేందుకు నీరులేక అల్లాడుతున్నారని, సకాలంలో నీరు విడుదల చేయకపోవడం, రెండుమూడురోజులకు ఒకసారి నీటి సరఫరా చేయడం, చేసిన నీటిసరఫరా సమయం కుదించడం తదితర కారణాలతో అనేక ఇబ్బందులను కాలనీ వాసులు ఎదుర్కోంటున్నారని ఆవేదనలను వ్యక్తం చేసారు. తక్షణమే నీటిసమస్యలను జీవీయంసీ సిబ్బంది పరిష్కరించాలని కోరారు. నీటి సరఫరాకోసం మూడు మోటార్లును అమర్చారని, అవి పనిచేయకపోవడం, నీటి సరఫరా పైపులు మద్యపగుళ్ళురావడంతో నీరు వృదాగా పోతుందని ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. తక్షణమే సమస్యను పరిష్కరించి కాలనీ వాసుల దాహార్తిని తీర్చాలని కోరారు.

## ఈ నెల 30న(రేపు) చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫార్మ కంపెనీ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 30(శుక్రవారం)విశాఖపట్నం, హైదరాబాద్‌లలో గల ఫార్మా కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి వసుధఫార్మా, గ్రాన్యూల్స్ ఇండియా, గ్రావిటీ ఫార్మా, విమల్ డ్రగ్స్ కంపెనీలకు సంబంధించి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.ఎంపికైన అభ్యర్దులకు ఎస్‌డి.ఐ, సి.ఎం.ఎస్, స్కిల్ సెంటర్ నందు 35 నుంచి 60 రోజులు ఫార్మా రంగానికి సంబంధించి శిక్షణ నిచ్చి,అనంతరం ఆయా కంపెనీలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్వ్యూకు హాజరుకాగోరు వారు ఎం.ఎస్.సి, బి.ఎస్.సి కెమిస్ట్రీ, పాస్, ఫైల్, ఇంటర్ ఎం.పి.సి, బై.పి.సి,ఐ.టి.ఐ, డిప్లొమా చేసిన వారై ఉండి 25 ఏళ్ళు లోపు గల పురుష అభ్యర్దులు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరు అవుతున్నవారు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, కుల దృవీకరణ, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటో తీసుకురావాలని, మరిన్ని వివరాలకు 8328191643 మొబైల్ నెంబరుకు సంప్రదించాలని కోరారు.

# విద్యుత్ అమరవీరుల పోరాటం వృధాకాలేదు

**విద్యుత్అమరవీరుల వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.నరసింగరావు**




విశాఖపట్నం: 2000 సంవత్సరం ఆగష్టు 28 హైదరాబాద్ (బషీర్‌బాగ్)లో జరిగిన విద్యుత్ పోరాట అమరవీరుల త్యాగం వృధాకాలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ నరసింగరావు తెలిపారు. కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో నాటి చంద్రబాబు ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డిల మరణించారు. వీరి వర్ధంతి సభ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మద్దిలపాలెం బస్‌స్టాప్ వద్ద జరిపారు. ఈ సభకు సిహెచ్ నరసింగరావు గారు ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళార్పించారు. ఈ సందర్భంగా నరసింగరావు గారు మాట్లాడుతూ 2000 సం॥రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేయడంతో పెద్దఎత్తున ప్రజలు ఉద్యమించారన్నారు. అనేక రూపాలలో తమ నిరసనలను తెలియజేసినా చంద్రబాబు మొండికేసి ముందుకు వెళ్ళడంతో ఆగష్టు 28న ఛలో హైదరాబాద్‌కు ప్రజలంతా స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. ఆనాటి ప్రభుత్వం వచ్చిన ప్రజలపై బషీర్‌భాగ్‌లో పోలీసులతో కాల్పులు జరిపి ముగ్గురు ప్రాణాలను తీసిందన్నారు. పోలీసుల లాఠీఛార్జీ చేయడంతో వందలాదిమందికి గాయాలు అయ్యాయన్నారు. ఈ పోరాటం వల్ల చంద్రబాబు నాయుడు 10ఏళ్ళు అధికారానికి రాలేకపోయారన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం 10 ఏళ్ళపాటు విద్యుత్ చార్జీలను పెంచడానికి సాహశించలేక పోయిందన్నారు. విద్యుత్ అమరవీరుల ఫలితమేనని అన్నారు. తరువాత వచ్చిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఛార్జీలను పెంచకపోయినా ప్రైవేట్ కంపెనీలు పెట్టేవిధంగా ఒప్పందం చేసుకుంది. అందులో భాగంగానే ఆనాడు హిందూజా కంపెనీ వచ్చిందన్నారు. ఈ కంపెనీ వస్తే స్థానికులకు ఉద్యోగాలు వస్తాయి. విద్యుత్ తయారు అవుతుందని ప్రజలను నమ్మబలికారు. కానీ నేటికీ హిందూజా కంపెనీలో ఒక్క ఉద్యోగం కూడా రాలేదు. విద్యుత్ తయారు కాలేదన్నారు. బాధితులకు ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు.

నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్.టి.పి.సిని ప్రైవేటీకరణ చేయడానికి పూనుకుంది. 46శాతం షేర్లు గతంలో అమ్మేసారు. అది చాలదన్నట్లు మరో 10శాతం షేర్లు అమ్మకానికి పూనుకుందన్నారు. నేడు ప్రభుత్వరంగ సంస్థ ఎన్‌టిపిసిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్‌టిపిసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఉద్యమానికి సిద్దమవుతుంది, సెప్టెంబరు 30న ఢిల్లీలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్కరణ వల్ల, ట్రూఆఫ్ ఛార్జీలు పేర చంద్రబాబునాయుడు పవర్‌పర్చేజ్ అగ్రిమెంట్ (పిపిఎ)లో అనేక లొసుగులున్నాయి. అవినీతి, అక్రమాలు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై సమగ్రవిచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన రెండోతరం సంస్కరణలు అమలుకు పూనుకుంది. దీనివలన ప్రజలపై భారాలు పడటంతో పాటు ఉన్న ఉద్యోగాలు ఊడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ సంస్కరణలను ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించేందుకు సిద్దంగా వుండాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, పి.మణి, ఎం.సుబ్బారావు, వి.కృష్ణారావు, కుమార్‌మంగళం, వి.నరేంద్రకుమార్, ఆర్‌పిరాజు కె ఎస్ కుమార్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.






# సమాజ సేవతోనే గుర్తింపు

- ఘనంగా బొగ్గు శ్రీను జన్మదిన వేడుకలు
- హాజరైన అధికార అనధికార, రాజకీయ, సినీ ప్రముఖులు
- స్వచ్ఛంధంగా రక్త దానం చేసిన యువత
- బొగ్గు శ్రీను మిత్ర మండలి మరిన్ని సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారు
- బొగ్గు శ్రీనును అభినందించిన డాక్టర్ పివి.రమణమూర్తి, ఏసీపీ ప్రభాకర్











విశాఖసిటీ : సమాజంలో నేటి యువత తమ వృతితో పాటు సమాజం పట్ల సేవా గుణం కలిగి ఉండాలని మంచి ప్రవర్తన కలిగిన నాడే గుర్తింపు లభిస్తుందని ప్రముఖ వైద్యులు కళా హస్పటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి, నగర ఏసీపీ కింజరాపు ప్రభాకర్ తెలియజేశారు. యువ నాయకుడు, సంఘ సేవకులు, బై భారత్ నగర్ గ్రామ అధ్యక్షులు బొగ్గు శ్రీను పుట్టిన రోజు వేడుకలు బొగ్గు శ్రీను మిత్ర మండలి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన డాక్టర్ పిపి.రమణమూర్తి, ఏసీపీ ప్రభాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీని నిర్మాత (బాబి ఎమ్మెల్యే ఫేమ్), జనసేన నాయకులు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, సినీ ఫైటర్ ఫేక్ శ్రీను, జై భారత్ నగర్ గ్రామ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కె.శివఅప్పారావు, రవి ప్రసాద్, పి.రాజు, శ్రీ రామ వినాయక యూత్ సభ్యులు, బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులు పోలీస్ అధికారులు సిఐ రఘువీర్ విష్ణు, ఎస్ఐ దివాకర్, వైఎస్ఆర్‌సీపీ సిటీ జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనూరాధ, శ్రీనివాస్ నగర్ సంక్షేమ సేవా సంఘం సభ్యులు, బర్మాకేంప్ నివాసుల సంక్షేమ సంఘం సభ్యులు, 41వ వార్డు టీడీపీ అధ్యక్షులు పెంటకోట త్రినాధ్, 38వ వార్డు టీడీపీ అధ్యక్షులు గన్ని వీరన్న చౌదరి, టీడీపీ యువ నాయకుడు కార్తీక్(కుట్టా), మాజీ కార్పొరేటర్ కోళ్ల బత్తుల వెంగళరావు, వార్డు అధ్యక్షుడు బొడ్డేటి నాడు, యువలీడర్ కిరణ్ కుమార్, మర్రిపాలెం యూత్ లీడర్ పోలాకి ఈశ్వరరావు (చిన్న), గౌరి సేవా సంఘం జాయింట్ సెక్రటరీ అళ్ళ హరికృష్ణ, ప్రముఖ వ్యాపార వేత్తలు సూరిశెట్టి లక్ష్మణ్, బాగాది విజయ తదితరులు పాల్గొన్నారు.

# 'బొత్స' బురదజల్లుతున్నారు

### బొత్స ఆరోపణల్ని ఖండించిన గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు శ్రీ భరత్



విశాఖపట్నం : చంద్రబాబు వియ్యంకుడికి అమరావతిలో చౌకగా భూములు కట్టబెట్టా రంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన ఆరోపణల్ని తెదేపా నేత, బాలకృష్ణ చిన్న అల్లుడు, గీతం విద్యా సంస్థల అధ్యక్షుడు ఎ.భరత్ ఖండించారు. తమ సంస్థకు కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గంలో బొత్స మంత్రిగా ఉండగానే భూములు కేటాయిం చారని స్పష్టంచేశారు. న్యాయపరమైన వివాదం నేపథ్యంలో ఆ భూముల్ని ఇంతవరకు తమకివ్వలేదని వెల్లడించారు. అప్పట్లో ప్రభుత్వం తమకు కేటాయించిన భూములు అమరావతి, విజయవాడ నుంచి సుమారు 100కి.మీల దూరంలో ఉన్నాయన్నారు. అదంతా కొండ ప్రాంతమేనని చెప్పారు. రాష్ట్ర విభజనకు ముందే ఈ భూముల కేటాయింపు జరిగిందని, అప్పట్లోనే ఎంఓయూపై సంతకాలు చేసినట్టు తెలిపారు. తన పెళ్లికి ఆరేళ్ల ముందే తాము ఆ ప్రాజెక్టు గురించి ఆలోచించామన్నారు. ఈ వ్యవహారంలో తెదేపా పాత్ర ఉందనేది పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేశారు. అమరావతిని తప్పుదారి పట్టించేందుకు, చంద్రబాబుపై బురదజలు ల్లదామనే ఉద్దేశంతోనే ఇలాంటి ఆరోపణలన్నీ చేస్తున్నారని మండిపడ్డారు. క్విడ్ ప్రోకో, ఇన్‌సైడర్ ట్రేడింగ్ వంటి పదాలు వాడినప్పుడు దాని వెనుక ఏదో ఒక ఆధారం ఉండాలని భరత్ అన్నారు.

# మళ్లీ మిగ్ నడపనున్న అభినందన్



హైదరాబాద్: వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ మళ్లీ మిగ్-21 యుద్ధ విమానాన్ని నడపనున్నారు. సెప్టెంబర్ 3వ తేదీన పఠాన్‌కోట్‌లో వైమానిక దళం ఓ కార్యక్రమం నిర్వహించనున్నది. ఆ రోజున బోయింగ్ ఏహెచ్-64ఈ అపాచీ గార్డియన్ అటాక్ హెలికాప్టర్లను వాయుదళంలోకి ఇండక్ట్ చేయనున్నారు. ఆ వేడుక సమయంలో అభినందన్ మిగ్ విమానాన్ని నడపనున్నారు. ఫిబ్రవరిలో జరిగిన బాలాకోట్ వైమానిక దాడిలో అభినందన్ మిగ్‌ను నడిపారు. ఫైటర్ విమానాలు జరిపిన డాగ్‌ఫైయిట్‌లో.. ఫిబ్రవరి 27వ తేదీన అభినందన్‌కు చెందిన మిగ్-21 పాక్‌లో కూలింది. పాక్ ఎఫ్-16 యుద్ధ విమానాలను తరుముతూ వెళుతున్న క్రమంలో అతడు ప్రయాణిస్తున్న మిగ్-21 బైసన్ విమానం దారితప్పింది. పాక్‌కు చెందిన ఎఫ్-16ను అభి నేలకూల్చాడు. మార్చి 1వ తేదీన అతన్ని పాక్ రిలీజ్ చేసింది. ఆ తర్వాత సెలవుల్లో ఉన్న అభినందన్ తిరిగి ఇటీవల విధుల్లో చేరారు. ఈ ఏడాది మే నెలలోనే అపాచీ గార్డియన్ హెలికాప్టర్లను బోయింగ్ అప్పగించింది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై మంత్రుల కమిటీ

అమరావతి : ప్రభుత్వ ఉద్యోగులు, అడ్వకేట్లు, జర్నలి స్టులతో పాటు పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే అంశంపై ఏపీ ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం పల్లి సుభాష్ చంద్రబోస్‌ను నియ మించింది. సభ్యులుగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఉన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జోవో జారీ చేసింది.

పుజారులు, ఇమామ్‌లు, పాస్టర్లకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు విధివిధానాలను రూపొందించి నివేదిక అందించాల్సిందిగా ఉపసంఘానికి ప్రభుత్వం ఆదేశించింది.

## సింధు పసిడి సాధన వెనక ఎంతటి కష్టం !

### ఆనంద్ మహీంద్రా



ముంబయి: ప్రపంచ ఛాంపియన్ పీవీ సింధుపై ప్రశంసల వర్షం కురుస్తూనే ఉంది. బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ కోసం ఆమె ఏ స్థాయిలో సన్నద్ధమయిందో చూపుతున్న వీడియోను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా షేర్ చేశారు. ఆమె ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించడం వెనక ఎలాంటి మర్మం లేదని, ఆమె కష్టాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని ట్వీట్ చేశారు. ఆయన షేర్ చేసిన వీడియోలో సింధు ఎంతో కష్టపడుతూ కనిపించింది. జిమ్‌లో వివిధ వర్కౌట్లు చేసింది. హైదరాబాద్‌లోని సుచిత్ర బ్యాడ్మింటన్ అకాడమీలో ఆమె సాధన తీసుకున్నట్లు ఈ వీడియో ద్వారా తెలుస్తోంది.

ఈ ఆదివారం జరిగిన బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ ఫైనల్స్‌లో నొజోమి ఒకుహర(జపాన్)పై సింధు విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. టోర్నీ పూర్తి చేసుకుని నిన్ననే సింధు భారత్ చేరుకుంది. ఆమెకు స్వదేశంలో ఘన స్వాగతం లభించింది. భారత్‌కు రాగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి కిరణ్ రిజిజును కలిసి పసిడి పతకాన్ని చూపించింది. అనంతరం హైదరాబాద్ చేరుకుంది.

## రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే బందుకు సంపూర్ణంగా మద్దతు

### రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి



విశాఖపట్నం : రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే బందుకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణ కుమారి తెలియజేశారు.

ఈరోజు రాష్ట్రంలో లో విద్యారంగం అభివృద్ధినీ పూర్తిగా అశ్రద్ధ చేసిందని ప్రభుత్వ కాలేజీలోని స్కూల్ లోని అరకొర సదుపాయాలతో ఈరోజు విద్యార్థులు బాధపడుతున్నారని అందుకు ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు చేపట్టాలని రమణి కుమారి అభిప్రాయపడ్డారు




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com